షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 280 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 28 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 270 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 14 August 2024 PAGES : 8 PRICE : 5/-



## తప్పుల మీద తప్పులు

- తవ్వేకొద్దీ బయటపడుతున్న వైసీపీ అరాచకాలు..
- అడ్డంగా బుక్కవుతున్న అధికారులు..
- ఓవైపు పోలీసులను అడ్డంపెట్టుకుని అక్రమ కేసులు బనాయింపు..
- మరోవైపు అధికారులను అడ్డంపెట్టుకుని వైసీపీ నాయకులు భూములను కబ్జా చేశారనే ఆరోపణలు

**అమరావతి**

వైసీపీ అరాచకాలు తవ్వేకొద్దీ బయటపడుతున్నాయి. అధికారంలో ఉన్న ఐదేళ్లు చేసిన తప్పులన్నీ వెలుగులోకి వస్తున్నాయి. మనవాడంటే చాలు.. ఎంతటి అరాచకానికైనా పాల్పడ్డారనే వాస్తవాలు బయటకు వస్తున్నాయి. తాడేపల్లి నుంచి ఆదేశాలు రావడమే ఆలస్యం.. కొందరు ఐపీఎస్ అధికారులు ప్రదర్శించిన అత్యుత్సాహం అంతా ఇంతా కాదు. ప్రస్తుత తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ అరాచకాలపై పూర్తిగా ఫోకస్ పెట్టకముందే పదుల సంఖ్యలో ఘటనలు బయటపడుతున్నాయి. ప్రభుత్వం దృష్టిసారిస్తే ఇంకెన్ని ఘటనలు బయటపడతాయోనన్న చర్చ జరుగుతోంది. వైసీపీ అధికారంలో ఉన్న కాలంలో కొందరు పోలీసు అధికారులు నిబంధనలు పాటించడం లేదని అప్పటి ప్రతిపక్షం టీడీపీ నేతలు గొంతు చించుకున్నా.. అధికార వైసీపీ పట్టించుకోలేదు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే అక్రమ కేసులు బనాయించారనే ఆరోపణలు ఉన్నాయి. - మిగతా3లో


### మద్యం వ్యవహారంపై సీఐడీ దర్యాప్తులో

## కొత్త కోణాలు

- పెట్టుబడులు, ఆస్తుల క్రయ విక్రయాలు, కంపెనీల ఏర్పాటుపై సీఐడీ అధికారులు ఆరా
- ఎన్నికల సమయంలో మద్యం సరఫరాలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు
- వైసీపీ ఓటమి తర్వాత ఆయన తన వెంట కొన్ని కీలక ఫైళ్లు తీసుకెళ్లినట్లు ఆరోపణలు

**అమరావతి**

మద్యం వ్యవహారంపై సీఐడీ దర్యాప్తులో కొత్త కోణాలు వెలుగుచూశాయి. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ, వైసీపీ పెద్దలు, వారి బినామీల ఆస్తులపై సీఐడీ ఫోకస్ చేసింది. ఈ క్రమంలో కృష్ణాజిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో వాసుదేవరెడ్డి కుటుంబ సభ్యుల పేరిట ఆస్తులు ఉన్నట్టు సీఐడీ అధికారులు గుర్తించారు. విలువైన భూములు ఉన్నట్టుగా సమాచారం సేకరించారు. - మిగతా3లో




## కుదరని ఏకాభిప్రాయం

- నామినేటెడ్ పోస్టుల్లో సయోధ్య కుదరని 'కూటమి'
- పదవులు ఆశిస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతల్లో ఉత్కంఠ
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పలు దఫాలు భేటీ
- అయినా కొలిక్కిరాని పదవుల పంచాయతీ
- కేడర్‌లో పెరుగుతున్న అసంతృప్తి జ్వాలలు



**అమరావతి**

నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో కూటమి నేతల్లో ఏకాభిప్రాయం కుదరలేదు. పదవులు ఆశిస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతల్లో ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించి రాని వారికి, పొత్తులో భాగంగా కొందరు టీడీపీ నాయకులైతే జనసేన, బీజేపీల కోసం అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలను వదులుకున్నారు. అలాంటి వారికి నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తామని అప్పట్లో వారికి చంద్రబాబు హామీ ఇచ్చారు. మరో వైపు జనసేన, బీజేపీ నేతల్లోనూ అదే తరహా ఒత్తిడి ఉంది. పోస్టుల పంపిణీ విషయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పలుమార్లు భేటీ అయి చర్చించినా పంచాయతీ ఇంకా తేలలేదు. ఐదేళ్ల పాటు పడిన కష్టాలను.. కేసులని పదవులు పొందడం ద్వారా మర్చిపోవాలని అనుకుంటున్నారు. - మిగతా3లో


## కూటమి గూటికి 8 మంది ఎమ్మెల్యేలు

- వైసీపీ రెండు గ్రూపులుగా చీలిపోయిందా?
- ఎందుకు జగన్ కంగారు పడుతున్నారు?
- అసలు వైసీపీలో ఏం జరుగుతోందన్న ఏపీ అంతటా చర్చ
- వైసీపీలో గ్రూపు రాజకీయాలు ఎక్కువగా ఉన్నాయని వార్తలు



**విశాఖపట్టణం**

వైసీపీ అధినేత జగన్‌బాబు కష్టాలు మొదలయ్యాయా? బొత్స రూపంలో ఆ పార్టీకి మరో ఉప్పు పొంచి ఉందా? వైసీపీ రెండు గ్రూపులుగా చీలిపోయిందా? ఎందుకు జగన్ కంగారు పడుతున్నారు? అసలు వైసీపీలో ఏం జరుగుతోందన్న చర్చ ఏపీ అంతటా సాగుతోంది. 2024 ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 సీట్ల వస్తాయని కలలో కూడా ఊహించలేదు ఆ పార్టీ నేతలు. ఆ షాక్ నుంచి నేతలు ఇంకా బయట పడలేదు. కనీసం నియోజకవర్గం వైపు కన్నెత్తి చూసిన సందర్భం లేదు. ఇప్పట్లో ఆ పార్టీ పుంజుకునే అవకాశాలు కనిపించలేదు. పార్టీకి వెన్నుముకగా ఉంటారను కున్న నేతలు రాం రాం చెప్పేస్తున్నారు. వైసీపీలో గ్రూపు రాజకీయాలు ఎక్కువగా ఉన్నాయని వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికితోడు ఏడుగురు ఎమ్మెల్యేలు వేరు కుంపటి పెట్టాలన్నది ఆ పార్టీ నుంచి ఓ ఫీలర్ బయటకువచ్చింది. ఇదే విషయమై మండలిలో విపక్ష నేత బొత్స - మిగతా3లో



## భారత్ సంపూర్ణ మద్దతు

- ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య కీలక చర్చలు
- "అధ్యక్షుడు పుతిన్‌తో ఈ రోజు మాట్లాడాను
- ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడుకున్నాం
- రష్యా-ఉక్రెయిన్ వివాదంతో పాటు ఇటీవలే నేను ఉక్రెయిన్‌లో పర్యటించడంతో నా ఆలోచనలను కూడా పంచుకున్నాను.
- అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ చర్చపై కేంద్ర ప్రభుత్వం కూడా ఒక ప్రత్యేక ప్రకటన విడుదల

## మీకు మీరుగా తిరిగిస్తేనే మంచిది

- ప్రభుత్వ భూముల ఆక్రమణదారులకు ఏపీ మంత్రి హెచ్చరిక
- ఆంధ్రప్రదేశ్ లో కూడా హైడ్రా తరహా వ్యవస్థ ఏర్పాటు చేయాల్సి వస్తుందని వార్నింగ్
- ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలూ నాశనం అయ్యాయన్న మంత్రి నారాయణ
- సెప్టెంబర్ 13న మరో 70 క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని వెల్లడి

**అమరావతి**

ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ లోని అన్ని వ్యవస్థలూ నాశనమయ్యాయని మంత్రి నారాయణ ఆరోపించారు. నాటి సీఎం ఇంటికే పరిమితం కావడంతో వైసీపీ ఎమ్మెల్యే లు, మంత్రులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రభుత్వ భూములను, పార్కులను ఆక్రమించారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇలా ప్రభుత్వ భూములను ఆక్రమించిన వాళ్లు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములను అప్పగించాలని సూచించారు. లేదంటే తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా తరహాలో మన రాష్ట్రంలో కూడా ఓ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి అక్రమార్కుల భరతం పడతామని - మిగతా3లో



# మద్యం వ్యవహారంపై సీఐడీ దర్యాప్తులో కొత్త కోణాలు

-మొదటిపేజీ తరువాయి

దీంతో కమీషన్లు అందుకున్న వైసీపీ పెద్దలు, బినామీల పేరిట ఉన్న ఆస్తుల గుర్తింపులో పురోగతి లభించినట్టయింది. మద్యం కమీషన్లు అందుకున్న వైసీపీ పెద్దలు, లేదా వారి బినామీలతో పాటు పెట్టుబడులు, ఆస్తుల క్రయ విక్రయాలు, కంపెనీల ఏర్పాటుపై సీఐడీ అధికారులు ఆరా తీస్తున్నారు. ఇందుకు సంబంధించిన కొన్ని వివరాలను సీఐడీ అధికారులు ఇప్పటికే సేకరించారు. పూర్తి వివరాలను సేకరించిన తర్వాత సాక్ష్యాలను పరిశీలించాలని నిర్ణయించింది. పూర్తి వివరాలు అందిన తర్వాత మాత్రమే కేసులో అరెస్టులు ప్రారంభించాలని సీఐడీ అధికారులు భావిస్తున్నట్టు సమాచారం.

### వాసుదేవ రెడ్డిపై ఫిర్యాదు

కాగా ఎన్నికల సమయంలో మద్యం సరఫరాలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు రావడంతో ఏపీ బేవరేజెస్ ఎండీ వాసుదేవరెడ్డిని ఈసీ పక్కకు తప్పించింది. అయితే... వైసీపీ ఓటమి తర్వాత ఆయన తన వెంట కొన్ని కీలక ఫైళ్లు తీసుకెళ్లినట్టు ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వ కార్యాలయం నుంచి అనుమానాస్పద రీతిలో ఫైళ్లు తీసుకెళుతుండగా చూశానంటూ.. గద్దె శివకృష్ణ అనే వ్యక్తి విజయవాడలోని నున్న పోలీసులకు సమాచారం అందించారు. వారు స్పందించకపోవడంతో సీఐడీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కాగా గద్దె శివకృష్ణ ఫిర్యాదు మేరకు ప్రసాదంపాడు ప్రాంతంలో ఉన్న ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ముందు నుంచి శివకృష్ణ స్నేహితుడితో కలిసి వాహనంలో వెళ్లారని, అక్కడ ఆగిఉన్న ఏపీ 39 ఎన్‌క్యూ 6666 నంబరు గల కారులో కొన్ని ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, ఇతర పత్రాలను ఎక్కిస్తుండటం గమనించానని పేర్కొన్నారు. తన స్నేహితుడితో కలిసి కొంత దూరం వాహనాన్ని వెంబడించానని, ఫైళ్లు తీసుకెళ్లిన వ్యక్తి వాసుదేవ రెడ్డి అని తెలుసుకుని పోలీసులకు సమాచారం ఇచ్చానని పేర్కొన్నారు. శివకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా డీఎస్పీ శ్రీనివాసరావు ఎఫ్ఐఆర్(17/2024) నమోదు చేశారు. ఐపీసీ 427, 397, రెడ్ విత్ 120(బి) కింద కేసు పెట్టారు. దర్యాప్తునకు ముగ్గురు సీఐల నేతృత్వంలో బృందాలను ఏర్పాటు చేసి రంగంలోకి దించిన విషయం తెలిసిందే.




# అమరావతి ఇక పదిలమేనా?

## వివాదాలకు ముగింపు ఎప్పటికి?

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన జరిగిన పదేళ్లు దాటిన తర్వాత కూడా ఏపీ రాజధానిపై నెలకొన్న సందేహాలు ఇంకా నివృత్తి కాలేదు. రాజు మారిన ప్రతిసారి రాజధాని మారుతుందన్నట్టు ఏపీ పరిస్థితి తయారైంది. సమాఖ్య వ్యవస్థలో భాగంగా రాజధాని నగరాన్ని ఎంపిక చేసుకునే స్వేచ్ఛ, అధికారాన్ని భారత రాజ్యాంగం రాష్ట్రాలకే కట్టబెట్టడంతో భౌగోళిక హద్దుల్ని మాత్రమే పార్లమెంటు చేసిన చట్టంలో పేర్కొంది. 2015లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిఆర్‌డిఏ చట్టాన్ని రూపొందించినా అమరావతిని ఏపీ రాజధానిగా నోటిఫై చేయలేదు. 2020 వరకు ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరాన్ని ధృవీకరిస్తూ కేంద్రం జారీ చేసిన ఎలాంటి ధృవీకరణలు తమ వద్ద లేవని కేంద్ర ప్రభుత్వం ఆర్టీఐ దరఖాస్తుకు సమాచారం ఇచ్చింది. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత అదే ఏడాది చివరిలో గుంటూరు-విజయవాడ మధ్య కృష్ణా తీరంలో ఉన్న ప్రాంతంలో రాజధాని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 2015 జనవరిలో ల్యాండ్ పూలింగ్ ప్రారంభించి రాజధాని కోసం భూ సమీకరణ ప్రారంభించారు. భూసేకరణ, ప్రభుత్వ భూములు, రైతుల నుంచి సమీకరించిన భూములతో కలిపి దాదాపు 51వేల ఎకరాల విస్తీర్ణంలో అమరావతి నిర్మాణాన్ని చేపట్టారు. 2019నాటికి దాదాపు రూ.10వేల కోట్ల రుపాయలను అమరావతిలో ఏపీ ప్రభుత్వం ఖర్చు చేసింది. 2019జూన్‌లో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వ ప్రాధాన్యతల్లో అమరావతిని తొలగించారు. రాజధాని అభివృద్ధి ప్రాధికార సంస్థను అమరావతి ప్రాంతానికి పరిమితం చేశారు. ఈ మేరకు అమరావతి పరిధి, విస్తృతిని కుదిస్తూ జగన్ ప్రభుత్వం అసెంబ్లీలో చట్ట సవరణలు చేసింది. అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా కాకుండా పరిపాలన రాజధానిని విశాఖపట్నంకు, శాసన వ్యవస్థను అమరావతికి, న్యాయవ్యవస్థను కర్నూలుకు మారుస్తున్నట్టు ప్రకటించారు. దీనిపై దాదాపు మూడేళ్ల పాటు రకరకాల వివాదాలు, న్యాయపోరాటాలు జరిగాయి. చివరకు ఏపీ హైకోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయపరమైన వివాదాలను కొలిక్కి తెచ్చేందుకు 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మూడు రాజధానుల వ్యవహారంలో వైసీపీ ప్రభుత్వం వెనకడుగు వేసింది. మరోవైపు అమరావతి వ్యవహారంలో రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య జరుగుతున్న వివాదం ఇప్పటికీ సుప్రీం కోర్టులో కొనసాగుతోంది. ఈ వివాదాన్ని ముగించేందుకు ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం ఎలాంటి చర్యలు ఇంకా మొదలుపెట్టలేదు. ఏపీలో టీడీపీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు సమీపిస్తోంది. ఇప్పటి వరకు రెండు విడతల్లో అసెంబ్లీ సమావేశాలు, నాలుగు సార్లు క్యాబినెట్ సమావేశాలు జరిగాయి. వీటిలో అమరావతి అంశం తెరపైకి రాలేదు. 2024 జూన్2తో ఉమ్మడి రాజధాని గడువు ముగిసిపోయింది. అమరావతి భౌగోళిక పరిధిని పూర్వపు స్థితికి తీసుకు వచ్చే ప్రక్రియ కూడా జరగలేదు. ఉమ్మడి రాజధాని గడువు ముగిసేలోపు సెక్షన్ 9,10 ఆస్తుల విభజన కొలిక్కి తీసుకురావాల్సి ఉన్నా అది పూర్తి కాకుండానే ఉమ్మడి గడువు ముగిసిపోయింది. ఉమ్మడి ఆస్తుల వ్యవహారంపై రెండు సార్లు తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు జరిగినా అర్థవంతమైన పరిష్కారం మాత్రం లభించలేదు. ఈ అంశంపై కూడా పదేళ్లుగా కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో రాజధానిపై నిర్ణయాధికారం రాష్ట్రానిదేనని పలు సందర్భాల్లో బీజేపీ పెద్దలు ప్రకటించారు. భారత రాజ్యాంగం ద్వారా రాష్ట్రాల నిర్ణయాధికారాల్లో జోక్యం చేసుకుంటే అనవసర వివాదాలు తలెత్తుతాయనే ఉద్దేశంతోనే కేంద్రం వైసీపీ అసెంబ్లీలో సిఆర్‌డిఏ చట్టం రద్దు, మూడు రాజధానుల నిర్ణయాలను ఎన్నడూ ప్రశ్నించలేదు. ఆంధ్రప్రదేశ్ వ్యవహారంలో జరుగుతున్న పరిణామాలను ప్రశ్నించలేదు. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం 2014-19 మధ్య నిధులను విడుదల చేసినట్టు పలు సందర్భాల్లో ప్రకటించింది. 2024 ఎన్నికల్లో కేంద్ర,రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వాలు ఏర్పాటు అయ్యాయి. సుప్రీం కోర్టులో ఉన్న వివాదాలను పరిష్కరించే విషయంలో కూడా తాత్సారం జరుగుతోంది. అమరావతి నిర్మాణానికి అనుకూలంగా ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును వైసీపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాలు చేసింది. ప్రస్తుతం ప్రభుత్వం మారి, ప్రాధాన్యతలు మారిన నేపథ్యంలో కోర్టు వివాదాలను పరిష్కరించుకోవడం, పిటిషన్లను ఉపసంహరించుకోవడం సులువైన అంశమే అయినా దానిపై కూడా రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉన్నంత కాలం విభజిత రాష్ట్రానికి అదే రాజధాని ఉంది. ఒకే రాష్ట్రానికి ఏక కాలంలో రెండు రాజధానులు ఉండే అవకాశం లేనందున అమరావతిని గతంలోనే నోటిఫై చేశారనే ప్రకటనలో అర్థం ఉండకపోవచ్చని అధికార వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మూడు రాజధానుల అంశానికి కాలం చెల్లిందని, అమరావతిని మాత్రమే కేంద్రం గుర్తిస్తోందని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఒకరు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఏపీ రాజధాని నిర్మాణం కోసం రూ.15వేల కోట్ల రుపాయల రుణానికి కేంద్ర భరోసా ఇవ్వనున్నట్టు నిర్మలాసీతారామన్ ప్రకటించారు. రాజధాని నిర్మాణం కోసం ఇప్పటికే రూ.9200కోట్లను ఏపీ ప్రభుత్వం ఖర్చు చేసింది. రాజధాని నిర్మాణం పూర్తి చేయడానికి రూ.60వేల కోట్లు ఖర్చవుతాయని అంచనా వేసినట్టు ఏపీ పురపాలక మంత్రి నారాయణ ఇటీవల ప్రకటించారు. దేశంలో కొత్త రాష్ట్రాల ఏర్పాటు, రాజధాని నగరాల ఎంపిక విషయంలో మరే రాష్ట్రంలో తలెత్తని సమస్య ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే ఎదురైంది. రాజధాని విషయంలో వైసీపీకి అమరావతిపై ఎలాంటి ఆసక్తి లేదని ఇప్పటికే స్పష్టమైంది. విశాఖను రాజధానిగా చేసుకుని పాలన చేయాలని అక్కడ శాశ్వత నిర్మాణాలు కూడా చేశారు. ఎన్నికల్లో అనూహ్యంగా వైసీపీ ఓటమి పాలైంది. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాజధాని పరిస్థితి ఏమిటనే దానిపైనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అమరావతి నిర్మాణానికి రూ.60వేల కోట్లను ఖర్చు చేయనున్నట్లు ఏపీ ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో రాజధానిపై ఉన్న సందిగ్ధతలకు ముగింపు పలకాల్సి ఉంది.



# చెవిరెడ్డి ఇష్యూతో కేడర్‌లో భయం... భయం

**తిరుపతి : :** ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి భారీ ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. దీంతో ఆ పార్టీ బలోపేతానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టి పెట్టారు. ఇప్పటికే పార్టీలో కొన్ని కీలక మార్పులు చేర్పులు చేస్తున్న ఆయన తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. వైఎస్ జగన్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమించారు. ఆయనకు ఏకంగా 25 పార్టీ అనుబంధ విభాగాల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. అదే ఇప్పుడు వైసీపీలో అసంతృప్తికి కారణమైంది. సొంత సెగ్మెంట్లో కొడుకుని గెలిపించుకోలేక పోయిన చెవిరెడ్డి పార్టీ పటిష్టానికి ఏం పనికి వస్తారని పలువురు సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. వైసీపీ రాష్ట ప్రధాన కార్యదర్శిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని నియమించారు పార్టీ అధ్యక్షుడు జగన్. పార్టీకి అనుబంధంగా ఉన్న పాతిక విభాగా పర్యవేక్షణ బాధ్యతలు కూడా అప్పగించారు మాజీ ముఖ్యమంత్రి జగన్. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఊహించని రీతిలో ఘోరపరాజయం పాలైంది వైసీపీ. దీంతో ఆ పార్టీ బలోపేతానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టి పెట్టారు. ఇప్పటికే పార్టీలో కొన్ని కీలక మార్పులు చేర్పులు చేస్తున్న ఆయన తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ క్రమంలో జగన్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించడంపై పార్టీ సీనియర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఓటమికి కారణమైన వారిలో చెవిరెడ్డి ఒకరు అని అలాంటి వ్యక్తికి తిరిగి కీలక బాధ్యతలు అప్పగించడం పార్టీ సీనియర్లకు మింగుడుపడటం లేదంట. ఎన్నికల సమయంలో సొంత సర్వేలు చేయించి అటు తెలంగాణలో కేసీఆర్, ఇటు ఏపీలో జగన్‌ని చెవిరెడ్డి భ్రమల్లో ఉంచారన్న విమర్శలు ఉన్నాయి. అలాంటి వ్యక్తిపై జగన్ ఇంకా అంతలా నమ్మకం ఉంచడాన్ని సీనియర్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారంట. అధికారంలో ఉన్నప్పుడు జగన్ సీనియర్ నాయకులను కాదని చెవిరెడ్డికి ప్రాధాన్యత ఇచ్చారు. మంత్రి పదవి ఇవ్వకపోయినా తుడా ఛైర్మన్‌గా, ప్రభుత్వ విప్‌గా అవకాశాలు ఇచ్చారు. ఆ పదవులను అడ్డం పెట్టుకుని మంత్రికంటే ఎక్కువగా చెవిరెడ్డి చెలాయించారు. అంతేకాకుండా ప్రభుత్వంలోని పలుశాఖల నుంచి జీతాలు ఇప్పించి ఓ సర్వే టీమ్‌ను కూడా అప్పట్లో చెవిరెడ్డి నడిపారు. ఏపీతో పాటు తెలంగాణలో కూడా సర్వేలు చేయిస్తున్నాని హడావిడి చేశారు. ముఖ్యంగా తిరుపతి, విజయవాడ, హైదరాబాద్‌లలో కార్యాలయాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున టీమ్స్ రిక్రూట్ చేసుకుంటూ హడావిడి జరిగింది. ఇక తిరుపతి జిల్లాలో తుడా ఛైర్మన్ హోదాలో టీటీడీ ఎక్స్ అఫిషియో సభ్యత్వం పొంది.. భూమనతో కలిసి పెత్తనం చేశారు. తన తర్వాత తుడా బాధ్యతలు కూమారుడికి అప్పగించారు. ఆ సమయంలో సైలంట్ గా తుడా నిధులను దారి మల్లించి తన నియోజకవర్గంలో పెద్ద ఎత్తున దుర్వినియోగం చేసారని, ముఖ్యంగా తుమ్మల గుంట చెరువు పేరుతో నిధుల దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. సర్వేల పేరుతో జగన్మోహన్ రెడ్డిని తప్పుదారి పట్టించిన వారిలో చెవిరెడ్డి కూడా ఒకరని క్యాడర్ గట్టిగా నమ్ముతుంది. అయన సర్వేలు పార్టీని కొంప ముంచాయిని అంటున్నారు. ముఖ్యంగా చెవిరెడ్డి సర్వేలు తెలంగాణలో పెయిల్ అయినా.. జగన్ ఆయన్నే నమ్మడంతో.. ఏపీలో కూడా సర్వేల హడావిడితో చెవిరెడ్డి స్వయంగా జగన్ కాన్ఫిడెన్స్ లెవల్స్ పెంచి.. పార్టీ కొంప ముంచారన్న విమర్శలు ఉన్నాయి. చెవిరెడ్డి తన నియోజకవర్గంలో 2014 నుంచే తన సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని.. ప్రతిసారి ఎన్నికల్లో వాడుకుంటూ వచ్చారు. అప్పట్లో ప్రతి వెయ్యి ఓట్లకు ఓ అనధికారిక వాలంటీర్‌ను సొంత డబ్బుతో నియమించుకుని హడావిడి చేసారు. 2019 ఎన్నికల్లో అది సక్సెస్ కావడంతో జగన్ రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చారని.. అదే ఆయన 30 ఏళ్ల సీఎం కలను నెరవేరకుండా చేసిందని పార్టీ శ్రేణులే అంటున్నాయి. చంద్రగిరిలో తనకు సొంత సైన్యం ఎలా ఉపయోగపడిందో చెప్పడం వల్లే జగన్ గుడ్డిగా ఫాలో అయ్యారంటారు. జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి వీర విదేయుడిని అని చెప్పుకునే చెవిరెడ్డి ఎన్నికల పలితాల తర్వాత హైదరబాద్, తిరుపతి, అమరావతి లోని తన సర్వే కార్యాలయాలు క్లోజ్ చేసి తర్వాత బెంగుళూరు షిఫ్ట్ అయ్యారు. అయితే తర్వత తన కుమారుడు మోహిత్‌రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదవ్వడంతో తిరిగి చంద్రగిరి కేంద్రంగా రాజకీయాలు ప్రారంభించారని అంటున్నారు. రాయలసీమకు సంబంధించి పెద్దిరెడ్డి తర్వాత సీనియర్ నాయకులు అయిన అనంతపురం మాజీ ఎంపి అనంతవెంకట్రామిరెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, కర్నూలుకు చెందిన కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు ఉండగా కేవలం శ్రీకాంత్ రెడ్డితో పాటు చెవిరెడ్డిలకు పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించడంపై నాయకులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారంట. సీనియర్లను గౌరవించకుండా, సామాజిక సమతుల్యత పాటించకుండా.. మరోసారి తమ సొంత సామాజిక వర్గానికి చెందిన భజనపరులకు జగన్ అవకాశం ఇవ్వడం విమర్శల పావుతుంది. ఎన్నికల సమయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిపై జరిగిన హత్యాయత్నం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. వైసీపీ ఓటమికి ఆ ఘటన కూడా ఒక కారణమైంది.

## మీకు మీరుగా తిరిగిస్తేనే మంచిది..

-మొదటిపేజీ తరువాయి

హెచ్చరించారు. ఈమేరకు మంగళవారం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే నెల 13న రాష్ట్రవ్యాప్తంగా మరో 70 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని చెప్పారు. విశాఖలోని వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌ను కూడా ఆధునికీకరిస్తామని వివరించారు. రుషికొండ భవనాలపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారని, వాటి విషయంలో ఏం చేయాలనే దానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ వివరించారు.

## తప్పుల మీద తప్పులు



-మొదటిపేజీ తరువాయి

వైసీపీ నేతల అరాచకాలు ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. రాష్ట్ర సరిహద్దులు దాటిపోయాయి. పైకి ఎంతో నిబద్ధత, నిజాయితీ కలిగిన అధికారులుగా కనిపించే కొందరు ఐపీఎస్‌లు వైసీపీ నేతల అరాచకాలకు వంతపాడినట్లు తెలుస్తోంది.

**తాజా ఘటనతో..**

కృష్ణా జిల్లాకు చెందిన వైసీపీ నేత కోసం మాజీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశాలతో పోలీసులు ముంబయికి చెందిన ఒక నటిపై అక్రమంగా కేసు బనాయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రేమిస్తున్నానంటూ నటించి పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసే సరికి.. వైసీపీ పెద్దల సహాయం తీసుకుని.. నటితో పాటు వారి కుటుంబ సభ్యులను కొందరు ఐపీఎస్ అధికారులు తీవ్రంగా వేధించారనే విషయం వెలుగులోకి వచ్చింది. బెయిల్‌పై విడుదలైన తర్వాత కూడా నటిని బెదిరించి ఖాళీ కాగితాలపై సంతకాలు పెట్టించుకుని.. పెళ్లి ప్రస్తావన తీసుకురాకూడదని హెచ్చరించినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ ఘటన బయటకు రావడం వైసీపీ నేతల అరాచకాలకు అద్దంపడుతోంది. ఈ ఒక్క ఘటన కాకుండా ఇలాంటి ఎన్నో ఘటనలు గత ప్రభుత్వంలో జరిగాయనే ప్రచారం జరుగుతోంది. వైసీపీ అధినేత జగన్‌కు ఇవ్వన్నీ తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దీంతో నాయకులంతా తమ ఇష్టారాజ్యంగా చెలరేగిపోయారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వైసీపీ నేతల అరాచకాలపై ఎన్ని ఫిర్యాదులు చేసినా అప్పట్లో పోలీసులు అసలు పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి.

**భూకబ్జాలపై ఉక్కుపాదం..**

ఓవైపు పోలీసులను అడ్డంపెట్టుకుని అక్రమ కేసులు బనాయింపు.. మరోవైపు అధికారులను అడ్డంపెట్టుకుని వైసీపీ నాయకులు భూములను కబ్జా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం ఇంకా భూకబ్జాలపై ఫోకస్ చేయలేదు. మొదటి హెచ్చరికగా మంత్రి నారాయణ భూకబ్జాదారులకు కీలక సూచనలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో భూములు కబ్జా చేసిన వాళ్లంతా వాటిని వదిలేయాలని.. లేదంటే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యాఖ్యానించారు. విశాఖలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి ఈ వ్యాఖ్యలు చేయడం ఆసక్తి రేపుతున్నాయి. అవసరమైతే హైడ్రా లాంటి సంస్థను తీసుకొస్తామని హెచ్చరించారు. దీంతో భూకబ్జాదారులపై ఏపీ ప్రభుత్వం దృష్టిసారించనున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే ఇంకెన్నీ అక్రమాలు, అరాచకాలు బయటకు వస్తాయో చూడాలి మరి.


## కుదరని ఏకాభిప్రాయం

-మొదటిపేజీ తరువాయి

కానీ రోజులు గడిచిపోతున్నాయి ... పదవుల పందేరం మాత్రం జరగడం లేదు. ఎప్పుడో రెండు నెలల కిందటే కార్యకర్తల నుంచి అభిప్రాయసేకరణ జరిపారు. కానీ ఇప్పటి వరకూ ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదు. ఎన్నికల్లో పోటీ చేయకపోయినా.. పార్టీ కోసం పని చేసిన వారికి పదవులు ఇచ్చేందుకు చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ఇలాంటి పదవుల్లో చాలా కీలకమైనవి ఉన్నాయి. టీటీడీ చైర్మన్.. ఏపీఐఐసీ చైర్మన్ వంటి పదవులకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అందుకే వాటికి పోటీ కూడా ఎక్కువగా ఉంటుంది. అలాగే కేబినెట్ హెూదా ఉన్న పదవులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. వాటన్నింటి కోసం పార్టీ కోసం శ్రమ పడిన వారు ఎదురు చూస్తున్నారు. అయితే చంద్రబాబు మాత్రం ఏదీ తేల్చలేకపోతున్నారు. ఇదిగో అదిగో ఊరిస్తున్నారు. ఈ క్రమంలో పదవులు ఫలానా వాళ్లకే నంటూ విస్తత ప్రచారం కూడా సోషల్ మీడియాలో జరుగుతోంది. అందులో ఎంత నిజం ఉందన్నది ఎవరికీ తెలియదు. నామినెటెడ్ పదవుల్లో ఓ ఫార్ములాను సిద్ధం చేశారని ప్రచారం జరిగింది. 70 శాతం టీడీపీకి.. మిగతా ముప్పై శాతం జనసేన, బీజేపీకి పంచుతారని చెప్పుకున్నారు. అయితే క్యాడర్ మొత్తం టీడీపీదే ఉంటుంది. పొత్తులు ఉన్న చోట్ల త్యాగం చేసి.. ఆయా పార్టీల విజయాలకు పని చేసింది తామేనని టీడీపీ నేతలంటున్నారు. జనసేన పార్టీకి అభిమానులు ఉన్నారు కానీ.. క్యాడర్ లేదని.. ఇప్పుడు ఆ పార్టీలో ఉన్నారన్న కారణంగా పదవులు ఇస్తే పని చేసిన టీడీపీ నేతలు అసంతప్తికి గురవుతారన్న భావన ఉందంటున్నారు. అలాగే బీజేపీ విషయంలోనూ అదే జరుగుతుందని ... అందుకే పదవుల ప్రకటన ఆలస్యమవుతోందని చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్యాడర్ లో కాస్త అసంతప్తి ఉంది. వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం లేదన్న భావన ఓ వైపు.. పదవులు రావడం లేదని అసహనానికి గురవుతున్నారు.

## కూటమి గూటికి 8 మంది ఎమ్మెల్యేలు

-మొదటిపేజీ తరువాయి



సత్యనారాయణను మీడియా అడిగితే దాన్ని నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారు. తాను జ్యోతిష్యం చెప్పే వ్యక్తిని కాదని తప్పించుకునే ప్రయత్నం చేశారు ఎమ్మెల్సీ బొత్స. మీడియా మాదిరిగా తాను స్పెక్యులేషన్ చేయలేనని, వాస్తవాలు ఏమైనా ఉంటేనే పార్టీలో మాట్లాడుకుంటామని చెప్పి ఇష్యూ నుంచి డైవర్ట్ అయ్యే ప్రయత్నం చేశారు. బొత్సకు పార్టీ ప్రయార్టీ ఇవ్వడాన్ని చాలామంది నేతలు జీర్ణించుకోలేకపోతున్నారట. వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేల్లో ఏడుగురు ఓ గ్రూప్‌గా ఏర్పడి పార్టీని కూటమిలో కలిపేందుకు ఆలోచన చేస్తున్నారట. ఈ విషయంలో టీడీపీ నోరు ఎత్తులేదు. జనసేన, బీజేపీ వైపు ఆయా నేతలు చూస్తున్నారని తెలుస్తోంది. తమ కు అసెంబ్లీలో మాట్లాడే అవకాశంలేదని, ఇలాంటి పరిస్థితుల్లో ఆ పార్టీలో ఉండేబదులు మరో పార్టీకి జంప్ అయితే బెటరని అనుకుంటున్నారు. గతంలో టీడీపీకి చెందిన ఎమ్మెల్యేలను అలాగే చేయాలని వైసీపీ భావించింది. ఆ పార్టీని నేతలు వీడలేకపోవడంతో ఆ ప్లాన్ బూమరాంగ్ అయ్యింది. ఏడుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారిపోతే వైసీపీ పనైపోయినట్టేనని అనుకుంటున్నారు టీడీపీ నేతలు. ఇలాంటి తలనొప్పులు భరించలేక తాడేపల్లి వదలి యలహంక ప్యాలెస్‌కి వెళ్లారని అంటున్నారు. మరి ఎమ్మెల్యేల వ్యవహారం బడ్జెట్ సమావేశాల్లో కొలిక్కి వస్తుందని అంటున్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

# ప్రకాశం

# గంజాయి అక్రమ రవాణాపై నిఘా

టోల్ ప్లాజా వద్ద తనిఖీల్లో రూ.11 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

గంజాయి రవాణా చెలామణి చేసే ముగ్గురు అరెస్టు రిమాండ్

సిబ్బందికి ఎస్పీ దామోదర్ అభినందన






(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, ఆగస్టు 27)

గంజాయి రవాణా చెలామణిపై ప్రభుత్వం చేపట్టిన విధానంలో భాగంగా చేపట్టిన నిఘా తనిఖీలలో టంగుటూరు టోల్ గేట్ వద్ద పోలీస్‌లు 11 లక్షల విలువైన 21 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు. ప్రభుత్వ ఆదేశాలతో ప్రకాశం జిల్లా ఎస్పీ ఎ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు స్వీయ పర్యవేక్షణలో సిఐ చావా హజరత్తయ్య టంగుటూరు పోలీస్‌లు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. టోల్ గేట్ వద్ద మంగళవారం చేపట్టిన తనిఖీలలో నర్సీపట్నం ప్రాంతం నుంచి ఎన్ హెచ్ 16 మీదుగా రోడ్డు మార్గం ద్వారా గంజాయిని రవాణా చేస్తున్న రెండు ఆటోలను సిఐ హాజరత్తయ్య ఆధ్వర్యంలో ఎస్ఐ నాగమల్లేశ్వరరావు, సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో రెండు ఆటోలు కెఎ 45ఎ 3514, కెఎ 41డి 6355లలో 21 కిలోల గంజాయి పట్టుబడింది. దాంతో పోలీస్ అధికారులు గంజాయిని స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. విచారణలో రెండు ఆటోలలో రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులు నాగరాజు కునిగల్ రంగప్ప,కొర్లి గంగు నాయుడు, మంచినల్లి రివన రవి కుమార్ లను అదుపు లోకి తీసుకుని విచారించగా గంజాయి (తరువాయి 4లో...)



# డ్యూటీ ఫస్ట్..బదిలీ నెక్స్ట్

చివరి రోజు విధులు మరవని

పొదిలి నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి

నూతన కమిషనర్ నియాకమంలో జాగ్రత్తలు పాటించాల్సిన ఎమ్మెల్యే కందుల

జాగ్రత్తపడకపోతే గత ఎమ్మెల్యే కు వచ్చిన చెడ్డ పేరు రావడం ఖాయం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 27)

మంగళవారం మధ్యాహ్నం నుండి బదిలీ పై వెళ్తున్నా కూడా చివరి సారిగా పొదిలి వీధుల్లో పారిశుధ్య పనులు పరిశీలించారు పొదిలి నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి. ఈ ఏడాది ఫిబ్రవరి 5న బాధ్యతలు చేపట్టి తనదైన శైలిలో ఉత్తమ పనితీరుతో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆయన పని చేశారు. ఇప్పుడిప్పుడే పొదిలి డ్రైనేజీ వ్యవస్థ గాడిన పడుతున్న తరుణంలో బదిలీ కావడంపై పొదిలి నగర పంచాయతీ ప్రజలకు చేదు వార్త అనే చెప్పాలి. సార్వత్రిక ఎన్నికల ముందు బదిలీ పై పొదిలికి వచ్చిన కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తొలి రోజు నుంచి వీధుల్లో తానే స్వయంగా చీపురు పట్టి అందరిని ఆశ్చర్యపరిచారు. మీలాంటి అధికారులుంటే మా ఊరు ఎప్పుడో బాగుపడేది సార్ అంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నేటి వరకు కూడా సార్ మా ప్రాంతాల్లో ఈ సమస్య ఉంది అంటే వెంటనే పరిష్కరించి అందరి మన్ననలు పొందారు. నగర పంచాయతీ కార్మికులను కూడా తన సొంత వారిలాగా చూసుకుంటూ ఆపద సమయంలో వారికి అండగా ఉన్నారు. కమిషనర్ చంద్ర శేఖర్ రెడ్డి సేవలు అభినందనీయమని ప్రజలు అభినందనలు చెబుతున్నారు. గత 40 ఏళ్ళలో ఎన్నడూ లేని విధంగా పొదిలి పట్టణంలో డ్రైనేజీలోని పూడికలను తీయించి పొదిలి డ్రైనేజీ వ్యవస్థ సరి చేస్తే పొదిలి పట్టణం ఇంత అందంగా ఉంటుందా అంటూ ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. మనం చేసే పని ఏదైనా దానికి న్యాయం చేయకపోతే వ్యర్థమేనన్న సిద్ధాంతాన్ని నమ్మి విధుల పై అంకిత భావంతో పని చేసే వ్యక్తి కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి అని పట్టణ ప్రజలు చెబుతున్నారంటే ఆయన పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఉద్యోగంలో చేరిన దగ్గర నుండి తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి, విలేకరులకు కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పొదిలి నగర పంచాయతీగా ఏర్పడిన తరువాత కమిషనర్‌లుగా వ్యవహరించిన భవాని ప్రసాద్, డానియేల్ జోసఫ్‌లు సొంత లాభానికే ప్రాధాన్యత ఇచ్చారు తప్ప ప్రజల సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవనే చెప్పవచ్చు. అందిన కాడికి దోచుకు తిన్నారు. ఓ రకంగా చెప్పాలంటే గత ఎమ్మెల్యేకు చెడ్డ పేరు రావడంలో ప్రధాన భూమిక పోషించిందని చెప్పడంలో సందేహం లేదు. గత కమిషనర్ డానియల్ జోసఫ్ వైసీపీ పార్టీ నేతలను సైతం వదలకుండా అందిన కాడికి దండుకున్నాడనే ప్రచారం జోరుగా సాగింది. అప్పటి ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి మున్సిపాల్టీలో జరిగే అవినీతి అక్రమాలను తెలుసుకునే సరికి వారికి రావాల్సిన చెడ్డపేరును అప్పటి కమిషనర్, కింది స్థాయి ఒకరిద్దరు సిబ్బంది మూటకట్టబెట్టారు. పట్టణంలో ఏ నిర్మాణం జరగాలన్నా వారికి కప్పం కట్టాల్సిందేనన్న ధోరణిలో ఆ నాటి కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి, మరో కార్యాలయ అధికారి వ్యవహరించి కోట్లు దండుకుని ఆ పాపం మొత్తం అప్పటి ఎమ్మెల్యేకు అంటగట్టారు. ఆ నాడు పని చేసిన వారిలో ఓ అధికారి ఇంకా పొదిలి నగర పంచాయతీలో తన విధులు వెలగబెడు తున్నాడు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో మార్కాపురం ఎమ్మెల్యేగా ఎన్నికైన కందుల నారాయణరెడ్డి గతంలో పని చేసిన అధికారుల పనితీరు ఆధారంగా ఏ విధంగా అప్పటి ప్రజాప్రతినిధి ఏ విధమైన అవినీతి అక్రమాలను మూట కట్టుకున్నారో వాస్తవాలు తెలుసుకని నూతనంగా నియమించే కమిషనర్ ఏ విధంగా పని చేస్తారో తెలుసుకోకపోతే గత ప్రజాప్రతినిధికి పట్టిన పరిస్థితి ప్రస్తుత ప్రజాప్రతినిధికి పట్టడం ఖాయం. మరి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పొదిలి నగర పంచాయతీ కమిషనర్ నియా మకం ఏ విధంగా అడుగులు వేస్తారో చూడాలి మరి....!

# జర్నలిస్టులు, ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి

మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 27)

ప్రభుత్వం, జర్నలిస్టులు కలిసి పనిచేస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్, డోల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో మంగళవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిలుగా మంత్రి గొట్టిపాటి, స్వామి, ఎంపీ శ్రీనివాసరెడ్డి, ఏపీడబ్ల్యూజి రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సభ సభ అధ్యక్షులుగా ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్వీ రమణ , ప్రకాశం జిల్లా వార్త బ్యూరో (తరువాయి 4లో...)

# జగన్ హయాంలో డిస్కంల అప్పులు తీర్చడానికి మళ్ళీ అప్పులు

విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 27)

జగన్ మోహన్ రెడ్డి పాలనలో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనమైందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో కాలంలో డిస్కంల అప్పులు అంతకంతకు పెరిగాయని ఆరోపించారు. డిస్కంల అప్పు లు పేరు చెప్పి కరెంటు బిల్లులు పెంచి జగన్ రెడ్డి ప్రజల రక్తం తాగారని మండిపడ్డారు. నాడు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లలో ఒక్కసారి కూడా కరెంట్ బిల్లులను పెంచింది లేదన్నారు. అయితే జగన్ రెడ్డి మాత్రం ఐదేళ్ల కాలంలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారని దుయ్యబట్టారు. డిస్కంల పేరు చెప్పి జగన్ విద్యుత్ చార్జీలు పెంచినా.. డిస్కంలకు ఒరిగింది ఏమీ లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. అంతేగాక వైసీపీ (తరువాయి 4లో...)

# ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు అవగాహన

ట్రాఫిక్ నియమాలు పాటించండి

రోడ్డు ప్రమాదాల బారిన పడకండి

ఎస్పీ ఏ ఆర్ దామోదర్

విద్యార్థులు, యువత డ్రగ్స్ దరి చేరకుండా

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

రోడ్డు ప్రమాదాలను నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే

సినీ నటుడు రఘు బాబులి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 27)

రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై జనాల్లో అవగాహన పెంచడానికి వినూత్న శైలిలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, ప్రకాశం జిల్లాకు చెందిన (తరువాయి 4లో...)





# ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు అవగాహన






తెలుగు సినీ నటుడు రఘు బాబు, పోలీస్ అధికారులు హెల్మెట్లు ధరించి బైక్ పై జిల్లా పోలీస్ కార్యాలయం నుండి కర్నూల్ రోడ్ జంక్షన్, ఆర్.టి.సి బస్టాండ్, అద్దంకి బస్టాండ్, కొత్తపట్నం బస్టాండ్, నెల్లూరు బస్టాండ్ మీదగా మినీ స్టేడియంకు చేరుకొని అక్కడ ఉన్న విద్యార్థులకు హెల్మెట్ ధారణ విశిష్టత, డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు మరియు రోడ్డు సేఫ్టీ ప్రమాణాలు పాటించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుట వలన రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఎక్కువ శాతం తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, దాని వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, కావున ఈ విషయాన్ని గుర్తించి తప్పకుండా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించి, ప్రాణాలను రక్షించుకోవాలని, నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కొందరు గమ్మత్తును ఆస్వాదించేందుకు, మానసిక ఒత్తిడి, సమస్యలు వలన కొందరు, విద్యార్థులు కొత్త పరిచయాలు ద్వారా చెడు వ్యసనాలతో డ్రగ్స్ సేవించడం మొదలు పెట్టి తుదకు వాటికి బానిసలై నేరాలకు పాల్పడుతున్నారని, డ్రగ్స్ వాడకం వలన ఆరోగ్యపరంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు. ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, సమాజంలో గౌరవం కోల్పోతారని అన్నారు. సినీ నటుడు రఘు బాబు మాట్లాడుతూ ప్రాణం ఎంతో విలువైందని, మన మీద కుటుంబం ఆధారపడి ఉంటుందని దృష్టిలో ఉంచుకొని హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండా, మద్యం సేవించి, నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని పేర్కొన్నారు. బాధ్యతా రాహిత్యంతో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదుకు తెచ్చుకోవద్దని సూచించారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు మీ దరి చేరకుండా స్మార్ట్ గా వ్యవరించాలని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. అంతకు ముందు రఘు బాబు ఆర్ టి సి బస్టాండ్ సిగ్నల్ సెంటర్ వద్ద వాహనదారులకు మరియు ప్రజలకు రోడ్డు భద్రత గురించి మరియు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించారు. వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, అప్రమత్తంగా వ్యవహరిస్తూ డ్రైవింగ్ చేస్తే చాలా ప్రమాదాలు జరగవని సూచించారు. అనంతరం ఒంగోలు టౌన్ పరిధిలో ద్విచక్ర వాహనాలకు అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లతో ప్రజలకు, తోటి వాహనదారులకు అసౌకర్యం కలిగిస్తూ ధ్వని కాలుష్యానికి కారణమవుతున్న మాడిఫైడ్ సైలెన్సర్ లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేశారు. మోటార్ వాహనాల చట్టం నిబంధనలు ఉల్లంఘించి వాహన తయారీదారులు ఇచ్చిన సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దాన్నిచ్చే సైలన్సర్లతో ప్రయాణిస్తే ఉపేక్షించమన్నారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు, డయల్ 112కు, పోలీసు వాట్సాప్ నెంబర్ 9121102266కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఎఎస్పీ (క్రైమ్) శ్రీధర్‌రావు, ఎఆర్ ఎఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, తాలూకా సిఐ అజయ్ కుమార్, ఆర్‌ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, ఒంగోలు టౌన్ ఎస్ఐలు, సిబ్బంది, వివిధ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపుల చెట్లు తొలగించండి

### వాహనదారుల అవస్థలు

### పట్టించుకోని ఆర్ అండ్‌బీ అధికారులు



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, ఆగస్టు 27)**

తిరుపతి జిల్లా పరిధిలోని సూళ్లూరుపేట నుంచి కోటకు పోవు ఆర్ అండ్ బి రోడ్డు కు ఇరువైపుల చెట్లు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ మార్గం గుండా నిత్యం అనేక ఆర్టీసీ, ప్రైవేట్ కంపెనీల బస్సులు ఆటోలు, స్కూటర్లు, నిత్యం వెళుతూనే ఉంటాయి. ఎదురుగా వచ్చే వాహనాలకు పక్కకు రావాలన్న రాలేని పరిస్థితిలో ఈ పిచ్చి చెట్లు మొలిచాయి. ఈ చెట్లు వల్ల ఎదురుగా వచ్చే వాహనం దగ్గరకు వచ్చేంత వరకు కనపడటం లేదని, ఒకవేళ కనపడినా పక్కకు సైడ్ ఇవ్వాలన్నా, ఇవ్వలేని పరిస్థితిలో చెట్లు మొలిచాయని, వాహనదారులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగేంత వరకు కాకుండా అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకి ఇరువైపులా ఉండే చెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

## పెన్షన్ కోసం పడి కాపులు

### పెన్షన్ ఆగిపోయి నాలుగేళ్లవుతున్నా పట్టించుకోని అధికార యంత్రాంగం



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఆగస్టు 27)**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం సామంతమల్లాం పంచాయతీ బొందలపాలెం గ్రామంలో చమర్తి మీనమ్మ భర్త అంకయ్య గత ప్రభుత్వ హయాంలో నాలుగేళ్ల ముందు ఆగిపోయిన వృద్ధాప్య పెన్షన్ తిరిగి మళ్లీ ఇప్పటికీ ఆమెకు మంజూరు కాలేదు. ఎంతోమంది అధికారుల వద్దకు వెళ్లినా సచివాలయం వద్దకు తిరిగిన ఏ ఒక్క అధికారి స్పందించలేదని నాకు పెన్షన్ ఆగిపోయి నాలుగేళ్లవుతుందని, ఇప్పటివరకు వస్తుందా రాదా అనే అనుమానంతో బతుకుతున్నానని తెలిపారు.

## రాబోవు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ కాలువ పూడికతీత పనులు




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 27)**

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 37వ డివిజన్, రాంనగర్, క్రాంతి నగర్‌లలో కాలువ పూడికతీత పనులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నగర మాజీ మేయర్ నందిమండలం భాను పర్యవేక్షించారు. నిరంతరం కాలువ పూడికతీత పనులను పర్యవేక్షించాల్సిన బాధ్యత స్థానిక నాయకులపై ఉందని గిరిధర్ రెడ్డి తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుగానే డ్రైనేజీ కాలువ పూడికతీతలు తీస్తున్నారని, నగర ప్రజలకు వర్షాకాలంలో ఇబ్బంది లేకుండా డ్రైనేజీ కాలువల్లో పూడికతీతల పనులు జరుగుతున్నాయని మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ అన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి జలదంకి సుధాకర్, టీ.ఎస్. శ్రీనాథ్, రమేష్ చౌదరి, మిద్దె శ్రీనాథ్, కార్తీక్, మహేష్, సురేష్, పి.వి. రాజేష్, శ్రీనివాసులు, అఖిల, రవి, హరి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ హయాంలో డిస్కంల అప్పులు తీర్చడానికి మళ్ళీ అప్పులు

హయాంలో అప్పులు 79 శాతం పెరిగినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అప్పు తెస్తే కానీ నడపలేని స్థితిలో డిస్కంలు ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన సబ్సిడీలు, ఇతర మొత్తాలు కలిపి ఇప్పటికి రూ.34,954 కోట్లను బకాయిలుగా ఉన్నాయని తెలిపిన మంత్రి వైసీపీ ఏలుబడిలో డిస్కంల అప్పులు కట్టడానికి మళ్లీ మళ్లీ అప్పులు చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఉన్న పరిస్థితిని మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి రవి కుమార్ పేర్కొన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వాటి పని తీరు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రేటింగ్‌లో కూడా మన డిస్కంలు 'ఏ' నుంచి బీ,సీ,డీ కేటగిరిలకు పడిపోయినట్లు గుర్తు చేశారు. రేటింగ్ పడిపోవడంతో అప్పులపై వడ్డీ రేటు కూడా పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో కూడా చంద్రబాబు నాయుడు విధానపరమైన నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరులో 'ఏ' రేటింగ్ ఉండేవని గుర్తు చేశారు. విభజన సమయంలో ఏపీ చాలా ఇబ్బందులు ఎదుర్కొందని.. సవాళ్లు మనకు కొత్తేమీ కాదని అన్నారు. విద్యుత్ వ్యవస్థను పటిష్ఠం చేయడంలో చంద్రబాబు నాయుడు కు మంచి ట్రాక్ రికార్డ్ ఉందని చెప్పారు. సీఎం ఇప్పుడు విద్యుత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. త్వరలోనే అప్పులను తగ్గించి, డిస్కంలను గాడిలో పెట్టేలా చర్యలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ రేటింగ్‌ల్లో ఏ ప్లస్ కోసం తాము ఆరాటపడమని తెలిపిన ఆయన, మా పనికి తగ్గ ఫలితాలు రానున్న రోజుల్లో ప్రజలు చూస్తారని వివరించారు. ఎట్టిపరిస్థితిల్లో కూడా ప్రజల మీద అధిక భారం వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

## గంజాయి అక్రమ రవాణాపై నిఘా

అక్రమ రవాణా గుట్టు బయట పడిందని సిఐ హాజరత్తయ్య మీడియాకి వివరించారు. ముద్దాయిల నుంచి అందిన సమాచారం మేరకు బెంగుళూరుకి చెందిన వ్యాపారి చెంచు నారాయణ రెడ్డి గురించి తెలిసిందని, ఆ కోణం నుంచి విచారణ చేస్తున్నట్లు సిఐ వివరించారు. సింగరాయకొండ సర్కిల్ పరిధిలో తీర ప్రాంతం, ఎన్ హెచ్ 16ల కేంద్రంగా జరిగే గంజాయి అక్రమ రవాణా చెలామణి పై నిరంతర నిఘా ఉంటుందని ఎక్కడైనా గంజాయి రవాణా చేసినా నిల్వ చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని సిఐ హాజరత్తయ్య హెచ్చరించారు. మీడియా సమావేశంలో టంగుటూరు ఎస్సై నాగమల్లీశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు. గంజాయి పట్టివేతలో పని చేసిన సిబ్బందిని ఎస్పీ దామోదర్, డి ఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు అభినందించినట్లు సిఐ తెలిపారు.

## జర్నలిస్టులు, ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి








ఇన్చార్జి అల్లు రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం జర్నలిస్టులను ఉద్దేశించి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల్లో జర్నలిస్టులపై దాడులు, అక్రమ అరెస్టులు జరిగాయని, మన ప్రభుత్వంలో అలాంటివి జరక్కుండా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులకు జరగవలసిన అందవలసిన అన్ని పథకాలు, జర్నలిస్ట్ యాక్టివేషన్ పాసులు ఇళ్ల స్థలాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి వెంటనే తగు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కనుమరునిది విలేకరులను ఉద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగానికి అవసరమైన నాలుగు పిల్లర్లలో నాలుగో పిల్లర్ జర్నలిస్టులే అన్నారు. ప్రపంచంలో నలుమూలల జరిగే సమాచారం ప్రజలకు చేరవేసేది ఒక జర్నలిస్టు మాత్రమే అని తెలిపారు. గడచిన ఐదేళ్లలో జర్నలిస్టులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుతం మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమ్ముచిత్త స్థానం, గౌరవం కల్పిస్తుందన్నారు. అనంతరం రాష్ట్ర ఏపీడబ్ల్యుకే అధ్యక్షులు సుబ్బారావు , జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ జర్నలిస్ట్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని మంత్రులను ఎమ్మెల్యేలను కోరారు. కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, ఎమ్మెల్యే సుధాకర్ బాబు, యర్రగొండపాలెం ఇన్చార్జి ఎరిక్షన్ బాబు, పాల్గొన్నారు. వారితో పాటు గొట్టిపాటి లక్ష్మి, మార్కాపురం జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణారావు, సిపిఎం సిపిఐ నాయకులు అందే నాసరయ్య, సోమయ్య, కృష్ణారెడ్డి, జర్నలిస్టులో తదితరుల పాల్గొన్నారు.

## వాహనచోదకులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

### సీఐ ఆవుల వెంకటేశ్వర్లు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, ఆగస్టు 27)**

ప్రతి ఒక్క వాహనచోదకులు హెల్మెట్ ధరించాలని మార్కాపురం సీఐ ఆవుల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మార్కాపురం పట్టణంలో హెల్మెట్ ధరించాలని కోరుతూ పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలపై ఉన్న చలాన్‌లను తగ్గించి చెల్లించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీస్ ఉద్యోగాల కోసం పోటీ పడే అభ్యర్థులు పోలీస్‌స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఎలిమెంట్ లేని వాహనాలు పట్టుకున్నచో నాయకులు ఎవరు ఫోన్లు చేసి వాళ్లను వదిలేయండి అనే చెప్పవద్దు అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు ఎం.సైదుబాబు, అంకమ్మరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమానికి కృషి

### ఎస్పీ ఏ ఆర్ దామోదర్
### మహిళా సిబ్బందికి ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించిన ఎస్పీ
### మహిళా సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు డాక్టర్లచే
### పలు వైద్య పరీక్షలు నిర్వహణ, ఉచిత మందుల అందజేత













(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 27)

ప్రజా శేయస్సు కొరకు అహర్నిశలు పనిచేసే పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే సంరక్షణే ధ్యేయంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఒంగోలు పట్టణంలోని పలు హాస్పిటల్స్ వారి సహకారంతో మంగళవారం జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో మహిళా పోలీసు సిబ్బంది, హోమ్ గార్డ్స్ వారి కుటుంబ సభ్యులకు, డిపిఓ మహిళా సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులకు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెగా మెడికల్ క్యాంపులో ఈ మెడికల్ క్యాంపులో కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్, గైనకాలజీ, కార్డియాలజీ, అర్థోపెడిక్, డెర్మటాలజీ, డెంటల్,ఆప్తమాలజీ, పీడియాట్రిక్, షుగర్ , థైరాయిడ్, న్యూరో, జనరల్ సర్జరీ, బిఎండి టెస్ట్,ఈసీజీ, జనరల్ మెడిసిన్, మొదలైన విభాగాలకు చెందిన నిపుణులైన డాక్టర్లు బృందంచే 263 మహిళా సిబ్బందికి పలు వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స చేసి ఉచితంగా మెడిసిన్ అందించారు. మహిళలకు వచ్చే సెర్వికల్, గర్భాశయ , ఇతర క్యాన్సర్ లక్షణాలు, తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, హెచ్పివి వ్యాక్సిన్ గురించి డాక్టర్ ప్రతిమా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది వారి ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని, మహిళలు ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినా కుటుంబ సభ్యులు బాధపడతారని గోప్యంగా ఉంచుతారని కావున ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే నిర్లక్ష్యం చేయరాదని, వెంటనే తగిన వైద్యం చేయించుకోవాలని సూచించారు. సిబ్బంది వారి ఆరోగ్య సంరక్షణపై తగినంత శ్రద్ధ వహించాలని, ఈ ఉచిత మెడికల్ క్యాంపు లో వారి ఆరోగ్య సమస్యలపై వైద్య పరీక్షలు చేయించుకుని తగిన చికిత్స తీసుకొని జీవితంలో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం, సమాజం బాగుంటుందని, మహిళా సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి భారి స్థాయిలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేపించుకున్న సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి పిలువగానే వచ్చిన వైద్య బృందానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ ఐ.డి కార్డు ద్వారా 3 సంవత్సరాలు వరకు రూ.100 విలువ గల ఓ.పి ద్వారా తమ హాస్పిటల్‌లో చూపించుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు శ్రీరామ్ హాస్పిటల్ వారు గత మెడికల్ క్యాంప్ లో తెలియజేసి ఉండగా వెంకట రమణ హాస్పిటల్ వారు పోలీస్ ఐ.డి కార్డు ద్వారా 3 సంవత్సరాలు ల్యాబ్ టెస్ట్ లపై 30%, కంటి అద్దాలపై 25% రాయితీలు, అలాగే ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వారు డాక్టర్ కన్సల్టేషన్ పైన 50% డిస్కౌంట్, యూనిట్ లో చేసే ల్యాబ్ పరీక్షల పైన 25% డిస్కౌంట్ ఇస్తున్నట్లు ఈ మెడికల్ క్యాంపులో తెలిపారు.

ప్రసాద్ హాస్పిటల్ వారు ఈ మెడికల్ క్యాంపులో ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఎఆర్ ఎఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, తాలూకా సిఐ అజయ్ కుమార్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ డాక్టర్లు ప్రతిమా, ఆంజనేయులు రెడ్డి, భారతి కొల్ల వెంకట రవీంద్రారెడ్డి, మువ్వల జోత్స్న, శ్యామసుందరి, మన్నం వీరయ్య చౌదరి హాస్పిటల్ డాక్టర్ వీరయ్య చౌదరి ( స్టేట్ వైస్ ప్రెసిడెంట్, ఐ. హెచ్ ఏ అండ్ జాయింట్ సెక్రెటరీ ఆఫ్ ఏపీ నర్సింగ్ హోమ్ అసోసియేషన్), వెంకట రమణ హాస్పిటల్ డాక్టర్లు సుబ్రహ్మణ్యేశ్వరి, సందీప్, ప్రసాద్ హాస్పిటల్ డాక్టర్లు జయ శేఖర్, త్రిలోచన్ సాయి, మహేష్ స్పయిన్ సెంటర్ డాక్టర్ దివ్య వారి సిబ్బంది, 104 వాహన సిబ్బంది పాల్గొన్నారు.

## టూవీలర్స్ నడిపే వారు హెల్మెట్లు ధరించాలి

### ఎస్ఐ సీహెచ్ శివ బసవరాజు

(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఆగస్టు 27)

జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు త్రిపురాంతకం ఎస్సై సీహెచ్ శివ బసవరాజు ఆధ్వర్యంలో హెచ్‌పీ పెట్రోల్ బంక్ నుంచి ఆంజనేయ స్వామి టెంపుల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ నందు హెల్మెట్స్ గురించి అవగాహన కల్పించారు. ఎస్సై శివ బసవరాజు మాట్లాడుతూ టూ వీలర్స్ వాహనాలు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించాలని, హెల్మెట్లు ధరిస్తే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదుపై అవగాహన సమావేశం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 27)

గిద్దలూరు పట్టణంలో బిజెపి సభ్యత్వ నమోదు అత్యధికంగా నిర్వహించాలని గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ కోరారు. సెప్టెంబర్ రెండవ తేదీన ప్రారంభం అవ్వనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, ఒబిసి మోర్చ కార్య వర్గ సభ్యులు వీర చక్రము, గిద్దలూరు పట్టణ బిజెవైఎం అధ్యక్షులు అలపాటి సాయి చరణ్, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,నున్న గురు భాస్కర్,జిల్లా మేధో కమిటీ మెంబర్ రెడ్డి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు శివపురం రవి కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు ఎంవీ రమణ పాల్గొన్నారు.

## ఆర్ఎస్‌యూ జాతీయ సభల లోగో ఆవిష్కరణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 27)

ఎస్వీ యూనివర్సిటీలో సెప్టెంబర్ 13,14,15 తేదీల్లో ఆర్ఎస్‌యూ జాతీయ మహాసభలు జరగనున్న సందర్భంగా ప్రముఖ వ్యక్తులతో ఆర్ఎస్‌యూ లోగోను విడుదల చేయించారు. టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు, నాగిశెట్టి మోహన్ దాస్ అడ్వకేట్, సీనియర్ క్రిమినల్ లాయర్, వెంకటరమణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. వారి వెంట రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈదుపల్లి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి అవినాష్, ఆర్ఎస్‌యూ జిల్లా సభ్యులు జాన్ మార్క్, షేక్ రియాజ్, సాయి నాని, వర్షిత్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## శిరస్త్రాణమే శ్రీరామ రక్ష

హెల్మెట్ వాడకం తప్పనిసరి
95 శాతం మరణాలు హెల్మెట్ లేకనే
హెల్మెట్ వాడండి మీమ్మలను,
మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబాన్ని కాపాడండి
పొదిలి సిఐ ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకం పై అవగాహన ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 27)

పొదిలి సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆవగాహన ర్యాలీ నిర్వహించారు. వాహన ప్రమాదాలలో 95 శాతం మరణాలు కేవలం హెల్మెట్ వాడకపోవడం వలనే జరుగుతున్నయని తెలిపారు. మీరు వేగంగా వెళ్లకపోయినా ప్రమాదం ఏ రూపంలో నైనా రావొచ్చు కాబట్టి మన జాగ్రత్తలో మనం ఉండాలన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి,మీరు మీ ఆధారపడ్డా కుటుభం సంతోషంగా ఉండాలంటే తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. జిల్లా ఎస్పి దామోదర్, డిఎస్పి లక్ష్మినారాయణ ఆదేశాల మేరకు హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు. పోలీస్ స్టేషన్ దగ్గర నుంచి బయలుదేరిన ర్యాలీ పెద్ద బస్టాండ్, చిన్న బస్టాండ్, రథం రోడ్ మీదుగా విశ్వనాథపురం అడ్డరోడ్డు వరకు సాగింది. ఈ ర్యాలీలో ఎస్ఐ వేమన, పోలీస్ సిబ్బంది, కొంతమంది యువకులు పాల్గొన్నారు.

## కేబిఎస్ఎస్ లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా మహేశ్వరి
## అభినందనలు తెలిపిన కేబిఎస్ఎస్‌నేతలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 27)



కాపు, బలిజ సంక్షేమ సేన లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఒంగోలు నగరంలోని మిరియాలపాలెంకు చెందిన ఆరిక.మల్లిఖార్జున రావు కుమార్తె ఆరిక మహేశ్వరిని నియమిస్తూ కాపు,బలిజ సంక్షేమ సేన రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు చేగొండి హరి రామ జోగయ్య మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. చిన్నతనం నుంచి ఎంతో చురుకైన మహేశ్వరి తన న్యాయశాస్త్ర విద్యను పూర్తి చేసుకున్న అనంతరం స్థానికంగా కొంత కాలం న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు అమరావతిలో ప్రారంభమైన తర్వాత గత 8 సంవత్సరాల కాలం నుంచి ఆమె హైకోర్టులో ప్రాక్టీసు చేస్తున్నారు. కొంత కాలం నుంచి కాపు, బలిజ సంక్షేమ సేనకు బాసటగా ఉంటూ, సామాజిక వర్గానికి చెందిన మహిళలను, యువతను చైతన్య పరుస్తూ, న్యాయ సలహాలు,సూచనలు అందిస్తూనే ఉన్నారు. అంతే కాకుండా జనసేన పార్టీ అభివృద్ధికి కూడా తన వంతుగా కృషి చేస్తున్నారు. కాపు, బలిజ సంక్షేమ సేన అభివృద్ధి కోసం ఆమె చేస్తున్న కృషిని గుర్తించిన హరిరామ జోగయ్య వెంటనే కే.బి.ఎస్.ఎస్. ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నందు ప్రత్యేక తీర్మానం చేయించి, ఆమెను రాష్ట్ర స్థాయి పదవికి ఎంపిక చేశారు. అంతే కాకుండా ఆమె నియామకానికి సంబంధించిన సమాచారాన్ని కే.బి.ఎస్.ఎస్. లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పోలిశెట్టి. రాధాక్రిష్ణకు తెలియజేసారు. ఈ సందర్భంగా అరిక.మహేశ్వరి మీడియాతో మాట్లాడుతూ కాపు, బలిజ సంక్షేమ సేన పెద్దలు తనపై ఎంతో నమ్మకంతో నాకు ఈ పదవిని ఇవ్వడం జరిగిందని, తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా కాపు, బలిజ సంక్షేమ సేన లీగల్ సెల్ తరుపున కాపు,బలిజ వర్గీయుల సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. కే.బి.ఎస్.ఎస్.రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షురాలు గా ఎంపికైన ఆరిక.మహేశ్వరిని కే.బి.ఎస్.ఎస్. నెల్లూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బెల్లపు వెంకట సుధా మాధవ్, జిల్లా ఉపాధ్యక్షురాలు శైలజా నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుసర్ల. శ్రీహరి, కందుకూరు నియోజక వర్గ కాపు బలిజ సంక్షేమ సేన మహిళా అధ్యక్షురాలు చదలవాడ కామాక్షి నాయుడు, నెల్లూరు జిల్లా కాపు బలిజ సంక్షేమ సేన మహిళా విభాగం నేత బెల్లపు. గౌరి, హైకోర్టు న్యాయవాదులు షేక్.మీరావలి, రాచూరి. లక్ష్మీకర్, పి.శ్రీకాంత్, తదితరులు అభినందనలు తెలిపారు.

తనను కే.బి.ఎస్.ఎస్. తరుపున రాష్ట్ర స్థాయిలో బాధ్యతాయుతమైన పదవిలో నియమించిన కే.బి.ఎస్.ఎస్. రాష్ట్ర అధ్యక్షుడు చేగొండి. హరిరామ జోగయ్య, కే.బి.ఎస్.ఎస్. రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు పోలిశెట్టి. రాధాకృష్ణ,అన్నమయ్య జిల్లా కే.బి.ఎస్.ఎస్.జిల్లా అధ్యక్షుడు శరత్ బాబు తదితరులకు మహేశ్వరి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## హెల్మెట్‌ధారణపై అవగాహన కల్పించిన ఎస్ఐ నరసింహారావు

(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 27)



పట్టణంలో మంగళవారం ఎస్ఐ నరసింహారావు ఆధ్వర్యంలో హెల్మెట్‌ధారణపై అవగాహన కలిగించేందుకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ హెల్మెట్ ధారణపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించడం వల్ల కొంత మేరకు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పక ధరించాలని మీరు ఐదువందల రూపాయలు పెట్టి కొనుగోలు చేసుకొని ధరించే హెల్మెట్ మీకు రోడ్డు ప్రమాదం సమయంలో ప్రాణాప్రాయం నుంచి కాపాడుతుందని మీ మొబైల్ ఫోన్‌కి గొరిల్లా గ్లాస్ ఎలాగో మీరు బండిపైన ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్ అలాగని వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావుకి ఘన సన్మానం

### అనంతరం విశ్వమాత 115 జయంతి ఉత్సవాలు




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 27)

విశ్వమాత మదర్ తెరిసా 115వ జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో స్థానిక స్వామి వివేకానంద ఆశ్రమంలో ఘనంగా నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు హాజరై ముందుగా మెట్టు గోవింద రెడ్డి తో కలిసి మదర్ తెరిసా కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మదర్‌థెరిసా భారతదేశానికి చేసిన సేవలు యనలేనివని ఇతర దేశాలలో పుట్టి భారతదేశం వచ్చి తన జీవితాన్ని త్యాగం చేసి ముఖ్యంగా మురికివాడలో కుష్టి వ్యాధిగ్రస్తులకు, టీబి వ్యాధిగ్రస్తులకు ఆమె చేసిన సేవలను కొనియాడారు. మాచర్ల ప్రముఖ లాయర్ నాగిరెడ్డి. మాట్లాడుతూ భారత ప్రభుత్వం నుంచి నోబుల్ బహుమతి పొందిన సేవకురాలని, విద్యార్థినీ, విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు సేవాభావం, దేశభక్తి ,క్రమశిక్షణ కలిగి ఉండి ఆమెను స్ఫూర్తిగా తీసుకొని అనేక సేవా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్‌థెరిస్సా సేవా సమితి అధ్యక్షుడు కిరీటి రెడ్డి, ఆర్యవైశ్య ప్రముఖులు పోలిశెట్టి పిచ్చయ్య, పదకొండవ వార్డు కాలనీవాసులు, చిన్నారులు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలి



## కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 27)
సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పిఎం సూర్య ఘర్ ముఫ్తి బిజిలీ యోజన పథకం అమలుపై మంగళవారం సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలో ఆమె జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పథకం యొక్క ఉద్దేశము, లక్ష్యాలు, గృహాలు, కార్యాలయాలు, పరిశ్రమలలో సౌరవిద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసే విధానం, అందుబాటులోకి తెచ్చేందుకు అనుసరించాల్సిన విధానాన్ని అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. కాగా, ప్రస్తుతం జిల్లాలో సౌర విద్యుత్ వినియోగ పరిస్థితి, విస్తృత స్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు ఉన్న అవకాశాలపై ఆమె ఆరా తీశారు. ఈ దిశగా ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలని వారికి దిశా నిర్దేశం చేశారు. సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కలిగే ఆర్థిక ప్రయోజనాలను, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ గురించి కూడా ప్రజలకు వివరించాలని కలెక్టర్ చెప్పారు. దీనిపై ఏ.పి.సి.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ. సత్యనారాయణ మాట్లాడుతూ మన జిల్లాలో టంగుటూరు మండలంలోని తూర్పునాయుడుపాలెం, తాళ్లూరు మండలంలోని తూర్పుగంగవరం, పామూరు మండలంలోని కంబాలదిన్నె, మార్కాపురం మండలంలోని వేములకోట, జరుగుమల్లి మండలంలోని పాలేటిపాడు గ్రామాలను ఈ పథకం క్రింద మోడల్ గ్రామాలుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఈ గ్రామాలలో సత్వరమే సౌర విద్యుత్ వ్యవస్థను విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలపైనా వీటిని ఏర్పాటు చేయాలని, అగ్రికల్చర్ ఫీడర్స్ మరియు మిక్స్ ఫీడర్స్ లోనూ సౌర విద్యుత్ పథకాన్ని వేగంగా అమలులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులకు



సబ్సిడీ డబ్బులు కూడా త్వరగా జమ అయ్యేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి పదిహేను రోజులకు ఒకసారి తాను ఈ పథకంపై సమీక్షిస్తానని చెప్పారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం. డి.రమేష్. డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, జడ్పీ సి.ఈ.ఓ. మాధురి, నెడ్‌క్యాప్ డెవలప్మెంట్ ఆఫీసర్, విద్యుత్ శాఖ అధికారులు, సోలార్ పవర్ సిస్టం వెండర్లు పాల్గొన్నారు.

## 41వ రోజుకు చేరుకున్న డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 27)
ఒంగోలు నగరంలో జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రంలో ఉచిత భోజన సదుపాయం 41వ రోజుకు చేరుకుంది. మంగళవారం నాడు చీదెళ్ల వెంకట సుబ్బారావు మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు చీదెళ్ల శ్రీనివాసరావు, రంగారావు, చలువాది హనుమంతరావు పేదల ఆకలి తీర్చడానికి ఉచిత అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదగా పేదలకు, కూలీలకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా జడ బాల నాగేంద్ర ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపి పాలనలో నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్న చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 27)
తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి కోవూరులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రంలో ఉన్న అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయన్నారు. వైసిపి నాయకులు అవనితి అక్రమాలతో రాష్ట్ర ఖజానాకు రావలసిన ఆదాయాన్ని తమ ఖజానాకు మళ్లించుకున్నారు. అందుకే రాష్ట్రం అప్పులు కుప్పగా మారిపోయింది అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైసిపి నాయకులు భూదందా లకు పాల్పడ్డారు. బెదిరించి పేదల భూములు లాక్కున్నారు.భూ కబ్జాలకు పాల్పడ్డారు. వీటన్నిటి పర్యవాసంగా ప్రజలు వైసిపి నీ ఓడించి, గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మెజారిటీతో కూటమికి పట్టం కట్టారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబునాయుడు వైసిపి ప్రభుత్వం హయాంలో నిర్వీర్యం అయిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అరాచకం నుండి అభివృధి వైపు తీసుకెళుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య బద్ధంగా పాలన చేస్తూన్నారు.ప్రజలుకు రాజ్యాంగ బద్ధంగా కల్పించిన హక్కులును గత ప్రభుత్వం కాలరాయగా, నేడు కూటమి ప్రభుత్వం వారి హక్కులను కాపాడుతుంది. అధికారంలోకి వచ్చిన ఈ 75 రోజులలోనే రాజధాని అమరావతి, పోలవరం ప్రాజక్టు లాంటి వాటి పనులు తిరిగి ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారన్నారు. ఉద్యోగస్తులకు, పెన్షన్ దారులకు ఒకటో తేదీన జీతాలు,పెన్షన్లు ఇస్తున్నారని పేర్కొన్నారు. వైసిపి నాయకుల భూ బాధితులకు న్యాయం చేయడం కోసం సెప్టెంబర్ ఒకటి తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. కోవూరు నియోజకవర్గంలో గతములో ఎన్నడూ లేనివిధంగా అత్యధిక మెజారిటీతో శాసనసభ్యురాలిగా ఎన్నికైన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోవూరు ప్రజల రుణం తీర్చుకోవడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని క్లీన్ కోవూరుగా తీర్చిదిద్దడం కోసం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో వారి సొంత నిధులతో కాలవలు అన్ని పూడికలు తీయుస్తున్నారన్నారు. అనేక పాఠశాలలో తమ సొంత నిధులతో మౌలిక వసతులు కల్పించారు. వికలాంగులు కు ట్రై సైకిళ్ళు పంపిణీ చేశారని తెలిపారు. అదే విధంగా జిల్లా మంత్రులు, ఎంపి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రశాంతిరెడ్డి ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాలికి సత్యనారాయణరెడ్డి, ఇంటురు విజయ్, ఇందుపూరు మురళీకృష్ణరెడ్డి, దువూరు రంగారెడ్డి, పొలిదాసు శ్రీనివాసులు, గుంజి శ్రీహరి, వేమయ్య, సప్పరం వెంకటేశ్వర్లు, సజ్జా అశోక్, కాకి భగవాన్, గేమిడి శివ, చల్లా మురళీ, అజిగంటి రమణయ్య, బొడ్డు శ్రీను, వేణుగోపాల్, వల్లేపు సురేష్, తలపాక లక్ష్మయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సిఐని సత్కరించిన టిడిపి నేతలు




(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 27)
పొదిలి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు ను పలువురు టిడిపి నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ ఉపాధ్యక్షులు మధిరాల నరసారెడ్డి, ఏటి కొండలు, ఏ కొండలు, పొదిలి వెంకటేశ్వర్లు, పొదిలి పట్టణ ఐటిడిపి నాయకులు గజ్జలకొండ వెంకటేష్, మండల టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకయ్యస్వామిపై ఉన్న అపార విశ్వాసంతో ఆలయ అభివృద్ధికి కృషి

**గొలగమూడిని షిర్డి తరహాలో అభివృద్ధి చేయడమే నా సంకల్పం**
**ఆలయ ఈఓ బాలసుబ్రహ్మణ్యం**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 27)
గొలగమూడిలో భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి ఆలయంలో గత 18 సంవత్సరాల్లో ఏ ఒక్కరూపాయి అవినీతి జరిగినట్లు నిరూపిస్తే తాను ఏ శిక్షకైనా సిద్ధమని ఆలయ కార్యనిర్వహణాధికారి బాల సుబ్రహ్మణ్యం సవాల్ విసిరారు. మంగళవారం ఉదయం గొలగమూడిలోని భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆలయంలో ఈవో బాల సుబ్రహ్మణ్యం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా జీతం తీసుకోకుండా శ్రీ వెంకయ్య స్వామి పై ఉన్న విశ్వాసంతో ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. తన 60 ఏళ్ల ప్రభుత్వ, ప్రైవేటు రంగాల ప్రస్థానంలో ఎక్కడ్కెనా అవినీతి జరిగినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధంగా వున్నట్లు ఆయన పేర్కొన్నారు. తనకు తానుగా ఇక్కడికి రాలేదని, హైకోర్టు ఆదేశాల మేరకు మాత్రమే తాను ఆశ్రమంలో పనిచేస్తున్నానన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, ఉభయ దాతలు, భక్తుల సహాయ సహకారాలతో వెంకయ్య స్వామి 42వ ఆరాధన ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహించామన్నారు. ఆరాధన ఉత్సవాలకు విచ్చేసిన వెంకయ్య స్వామి వారి కుటుంబ సభ్యులము అని చెప్పుకునే వారికి మర్యాదపూర్వకంగా దర్శన ఏర్పాట్లు చేసి గౌరవించామన్నారు. తనపై, ఆలయంలో ఆరాధనోత్సవాల ఏర్పాట్లపై వారు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలుగా ఆయన కొట్టిపారేశారు. వారికి గౌరవంగా దర్శనం చేయించామని అయినా వారు దర్శనం చేయించలేదని, మర్యాద ఇవ్వలేదని చెప్పడం సరి%యి%ట్ననది కాదన్నారు. న్యాయస్థానాలు కూడా స్వామి వారి వారసులుగా ఎవరికి హక్కులు కల్పించలేదన్నారు. కుటుంబ బంధాలు అన్ని వదిలేసిన వారే అవధూతలు అని, స్వామివారు పరమపదించిన సమయంలో ఈ కుటుంబ సభ్యులు అనేవారు ఎందుకు ఆయన వద్దకు రాలేదని, సమాధిలో పెట్టే సమయంలో కూడా కుటుంబ సభ్యులు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. స్వామివారు.. జీవంతో ఉన్న రోజుల్లో ఏనాడ్కెనా ఈ కుటుంబ సభ్యులు అని చెప్పుకునే వాళ్ళు కనీసం ఆయన గురించి పట్టించుకున్నారా? స్వామి వారి పరమపదించిన తరువాత భక్తులు, గొలగమూడి గ్రామస్తులు సమాధిలో స్వామివారిని పెట్టడం జరిగింది తప్ప కుటుంబ సభ్యులు ఎవ్వరూ రాలేదని చెప్పారు. నాగుల వెల్లటూరును వదిలేసి వచ్చిన స్వామివారిని కనీసం పట్టించుకోని వాళ్ళు ఇప్పుడు కుటుంబ సభ్యులు అంటూ రావడం ఏమిటి అని ప్రశ్నించారు. అయినా వచ్చిన వారికి ఆలయంలో తగిన దర్శన ఏర్పాట్లు చేసినప్పటికీ చేయలేదని చెప్పడం ఏమిటన్నారు. ఆలయంలో అన్ని ఏర్పాట్లు భక్తులకు ఆరాధనోత్సవాల్లో కల్పిస్తే తాగేందుకు నీళ్ల లేవని, కాళ్లు కాలిపోతున్నాయని, షెల్టర్లు లేవని చేసిన ఆరోపణలు అర్థరహితమన్నారు. ఉత్సవాలకు దాదాపుగా 2 లక్షల మంది వరకు భక్తులు విచ్చేశారని, వారికి ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

గొలగమూడి ఆశ్రమ పర్యవేక్షణ పూర్తిగా హైకోర్టు నియమించిన కమిటీ ద్వారానే జరుగుతుందని, ఇందులో ఇతరులకు ఎటువంటి సంబంధం లేదన్నారు. గత 18 సంవత్సరాలుగా ఆశ్రమంలో సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని, మా కమిటీ చేస్తున్న సేవలను గుర్తించిన హైకోర్టు ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఆశ్రమ అభివృద్ధి విషయమై సమీక్షించి ఇదే కమిటీని కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తూ వస్తుందన్నారు. నేను ఆశ్రమ బాధ్యతలు తీసుకోకముందు ఆశ్రమ ఆస్తి 7 కోట్లు మాత్రమేనని ఇప్పుడు ఈ 18 సంవత్సరాలలో స్వామి వారి ఆశ్రమ ఆస్తి దాదాపుగా 200 కోట్లకు చేరిందన్నారు. అన్నదాన సత్రంలో ప్రతి ఏడాది పది లక్షల మంది భక్తులకు ఉచితంగా అన్నదానం చేస్తున్నామన్నారు. ఆశ్రమంలో నిర్వహించే వైద్యశాలలో ఖరీద్కెన జైపూర్ ఫుట్ పరికరాలను వికలాంగులకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. నిరంతరం పేదలకు ఉచితంగా పలు రకాల మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఆశ్రమ పాఠశాల ద్వారా పేద విద్యార్థులకు విద్యతో పాటు, హాస్టల్ వసతి కూడా కల్పిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. స్వామి మీద ఉన్న అపారమైన నమ్మకం, విశ్వాసంతో స్వామివారికి సేవ చేసుకుంటూ ఇక్కడ ఉంటున్నాం తప్ప... ఎటువంటి దురుద్దేశం లేదని ఆయన పునరుద్ఘాటించారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా, అసత్య ఆరోపణలు చేసినా వెనుకాడకుండా శ్రీ వెంకయ్య స్వామి ఆలయాన్ని షిరిడి తరహాలో అభివృద్ధి చేయడమే నా ప్రధాన సంకల్పంగా ఈవో బాలసుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు.

## పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 27)
సమాజంలోని ప్రజా సమస్యలు, అట్టడుగు వర్గాల గొంతుకను ప్రభుత్వం దృష్టికి సమాజం దృష్టికి తీసుకొని వచ్చే పాత్రికేయ సోదరుల సమస్యల పరిష్కారానికి ఎన్డీయే ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహృదయభావంతో ఉన్నారని, పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తామంతా ముందుంటామని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు . మార్కాపురం పట్టణంలోని కాలేజీ రోడ్డులోని మాధవి గ్రాండ్ ఇన్ కళ్యాణ మండపంలో ఏపియుడబ్ల్యుజె జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , సాంఘిక శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య , ఎస్.ఎన్.పాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దామచర్ల సత్య , యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు , దర్శి టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి , మార్కాపురం జనసేన ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, రాష్ట్ర ఏపియుడబ్ల్యుజె అధ్యక్షులు ఐవీ సుబ్బారావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్, జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం నిల్వలు పారదర్శకంగా వెల్లడించాలి

**జె సి ఆర్ గోపాలకృష్ణ**





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 27)
జిల్లా వ్యాప్తంగా వున్నా రైస్ మిల్లుల సమావేశం ఈ రోజు జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ముందుగా జిల్లా పౌర సరఫరా అధికారి ఉదయ భాస్కర్ రైస్ మిల్లుల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వారు కేంద్ర ప్రభుత్వం పోర్టల్ లో స్టాక్ వివరాలు ఆన్లైన్ నమోదు చేసే విధానం ఉదాహరణతో వివరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు పారదర్శకంగా నిల్వలు వెల్లడించాలని, ఏవిధమైన పొరపాట్లకు తావు ఇవ్వరాదని హెచ్చరిక జారీ చేశారు. ఏ క్షణం లో తనిఖీ చేసిన నిల్వలు సరిపోవాలని, మిల్లులో ఏ విధమైన రేషన్ బియ్యం నిల్వ ఉంచారాదు అని తెలియచేసారు. అవకతవకలకు పాల్పడవద్దని, పాల్పడితే 6ఏ కేసులు నమోదు తప్పదు అని హెచ్చరించారు. మిల్లర్లకు పెండింగ్ వున్నా అన్ని బిల్లులు పాస్ చేసాము అని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా పౌర సరఫరా అధికారి లేదా జిల్లా పౌర సరఫరాల మేనేజర్ గారిని సంప్రదించాలి అని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సీఎంఆర్ మిల్లుల అధ్యక్షులు చుండూరు రవి, రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్షులు శ్రీనివాస్ ఇతర మిల్లర్లు సహాయ సరఫరా అధికారులు పుల్లయ్య రవి ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ గురించి అవగాహన పెంచుకోవాలి

**గిద్దలూరు సిఐ సురేష్**

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 27)
హెల్మెట్ పెట్టుకోవడం ప్రాణాపాయం నుండి రక్షణ ఉంటుందని గిద్దలూరు సిఐ సురేష్ బాబు తెలిపారు. గిద్దలూరు పట్టణం లోని రాచర్ల గేటు సెంటర్లో హెల్మెట్స్ గురించి అవగాహన కార్యక్రమం, బైక్ ర్యాలీ నిర్వహించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించాలని, హెల్మెట్లు ధరిస్తే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఒంగోలు డిఎస్పీని కలిసిన డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 27)

ఒంగోలు డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాయపాటి శ్రీనివాసరావుని మంగళవారం ఏపి డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం కమిటీ సభ్యులు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. డిఎస్పీని కలిసిన వారిలో జర్నలిస్టు ఫోరం జిల్లా నాయకులు బొడ్డు శ్రీనివాసరావు, ఒంగోలు డివిజన్ డిజెఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు జి శివాజీ, ఉబ్బా అశోక్, ట్రెజరర్ పి సురేంద్ర, సభ్యులు పాండు, ఆర్ దేవదానం, తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి సీఐ ఖాజావలిని కలిసిన లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దమ్ము వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 27)

కనిగిరి నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన షేక్ ఖాజావలిని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దమ్ము వెంకటేష్ లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మంగళవారం సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ కు పుష్పగుచ్చం అందజేసిన వెంకటేష్ నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టినందుకు అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కనిగిరి సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తీసుకునే చర్యలకు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెల్లంపల్లి ఉపాధి హామీ అవినీతి పై స్వయంగా కూలీలను అడిగి విచారణ చేశాం

### ఒంగోలు క్లస్టర్ ఏపీడి పాలేటి వెంకట్ స్వామి





(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఆగస్టు 27)

మండలంలోని కెల్లంపల్లి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం పనుల్లో ఫేక్ మాస్టర్ల ద్వారా అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని అదే గ్రామానికి చెందిన తమ్మిశెట్టి శ్రీనివాసులు జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరిస్తూ డ్వామా పిడి అనుమతితో మంగళవారం ఎంక్వయిరీ చేయడం జరిగిందని ఒంగోలు క్లస్టర్ ఏపీడి పాలేటి వెంకటస్వామి తెలిపారు, కెల్లంపల్లి దొరసానమ్మ చెరువులో మంగళవారం సుమారుగా 400 మందికి పైగా కూలీలు పనులు చేస్తున్న సమయంలో ఫేక్ మాస్టర్ల వివరాలను స్వయంగా కూలీలను అడిగి వాస్తవాలను తెలుసుకున్నామని తెలిపారు. సుమారుగా 200 మందికి పైగా పనులకు రాకుండా నాలుగైదేళ్ల పాటు మస్టర్లు వేసి నగదును డ్రా చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. మా దగ్గర ఉన్న జాబితా ప్రకారం ఫిర్యాదులో పేర్కొన్న ఫేక్ మాస్టర్ల వివరాలను ఒక్కొక్కరిని స్వయంగా కూలీలను అడుగుతూ పేర్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. అయితే ఫిర్యాదులో పేర్కొన్న వ్యక్తులకి రికార్డుల ఆధారంగా నగదు అందాయా లేదా అన్నది రెండు, మూడు రోజుల్లో ఎఫ్‌టిఓ రికార్డులను పరిశీలించిన పిమ్మట వాస్తవాలను తెలుసుకునేందుకు సంబంధిత రికార్డులను ఆఫీసుకు తీసుకురావాలని ఏపీవో, ఈసీ, టిఏలను ఆదేశించామని తెలిపారు. రికార్డులు ఎంక్వైరీ పూర్తి అయ్యాక డ్వామా పిడికి రిపోర్ట్ చేస్తానని ఒంగోలు క్లస్టర్ ఏపీడి పాలేటి వెంకటస్వామి తెలిపారు. ఆయన వెంట ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు ఎన్.ఆర్.ఇ.జిఎస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి ఘన వీడ్కోలు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 27)

పొదిలి నగర పంచాయతీ కమిషనర్ ఎల్ చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం మధ్యాహ్నం తన బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా పొదిలి నగర పంచాయతీ సిబ్బంది ఆయనను ఘనంగా పూలమాలలు, శాలువాలు, బొకేలతో సత్కరించి ఘన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పొదిలి ప్రజలు, తన తోటి సిబ్బంది, ప్రజాప్రతినిధుల ఆత్మీయత తాను ఎన్నడూ మరువలేనన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల సర్వీసును పెంచి తనకు మరో మారు అవకాశం వస్తే ఖచ్చితంగా తిరిగి పొదిలికి వచ్చి తాను చేయాలనుకున్న పొదిలి అభివృద్ధి చేసి చూపిస్తానని, మీ ప్రేమాణురాగాలు ఎన్నటికీ మరువలేనని ఆయన తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన భోజనాలను ఆయన స్వయంగా వడ్డించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతీరావు, శానిటరీ మేస్త్రీ కళ్యాణ్, పంచాయతీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది,











## హెల్మెట్ భారం కాదు.. ప్రాణ రక్షణ తనతో పాటు ప్రజల ప్రాణం విలువ తెలుసుకోవాలి

– పోలీస్ చర్యలకు ప్రజలు సహకరించాలి – సిఐ చావా హాజరత్తయ్య పిలుపు






(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 27)

ప్రాణం విలువ తెలుసుకుని ఇంటి నుంచి రోడ్డు పైకి వచ్చే ద్విచక్ర వాహన చోదకులు తమ ప్రాణంతోపాటు ఇతరులు ప్రాణాలను గురించి అవగాహనతో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సిఐ చావా హాజరత్తయ్య పిలుపు ఇచ్చారు. కూడలి గ్రామం సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై బి.మహేంద్ర పోలీస్ స్టేషన్ వద్దనుండి ట్రంక్ రోడ్డుపై హెల్మెట్ ప్రాధాన్యత అవసరం గురించి ఏర్పాటు చేసిన మోటర్ సైకిల్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. స్టేషన్ పరిధిలో ఎస్సై మహేంద్ర వాహన చోదకులతో కలిసి స్టేషన్ వద్ద నుండి ట్రంక్ రోడ్డు, కందుకూరు రద్దు కూడలి, తిరిగి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేంద్ర మాట్లాడుతూ ప్రాణం విలువైందని, తనతో పాటు తమ కుటుంబం ఉందని గుర్తు పెట్టుకుని రోడ్డు మీదికి వచ్చే ప్రతి వాహన చోదకుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని హితవు చెప్పారు. రోడ్డు పైకి వచ్చి వాహనం తోలే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేకుండా రోడ్డు పైకి వస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని, శాంతి భద్రతల పరిరక్షణ ట్రాఫిక్ నియంత్రణకి సహకరించాలని కోరారు. ర్యాలీలో స్థానిక ప్రజలు హెల్మెట్ ధరించి పాల్గొన్నారు.

## ఆకుపాటి నోహిత్ పుట్టినరోజు సందర్భంగా నారాయణస్వామి ఆలయంలో వాటర్ ఫ్రిజ్ బహూకరణ








(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 27)

పామూరు పట్టణ రెండో ప్రాదేశిక ఎంపిటిసి డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ కుమారుడు ఆకుపాటి నోహిత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నోహిత్ పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు చేయించి, అనంతర కొమ్మినేని వంశస్తులైన ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ఆఫీసునకు కార్యనిర్వహణాధికారి గిరి రాజు నరసింహ బాబు సమక్షంలో వాటర్ ఫ్రిజ్ సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని ఆదినారాయణ, వెంకట్రావు దాతలు ఆకుపాటి వెంకటేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నెల్లూరు జిల్లాలోని ఏ ఎస్ పేట దర్గాలో కందూర్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. జన్మదిన వేడుకలలో ఆకుపాటి వెంకటేష్ కుటుంబ సభ్యులు, ఆకుపాటి మిత్ర బృందం పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### తహసీల్దార్ శైలేంద్ర కుమార్



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 27)

రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెద్దారవీడు మండల రెవెన్యూ తహల్దార్ శైలేంద్ర కుమార్ అన్నారు. పెద్దారవీడు రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటి వారం నుంచి పెద్దారవీడు మండల కేంద్రంలో ఉన్న 19 గ్రామపంచాయతీలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనికి ఇంకా షెడ్యూలు ఖరారు చేయలేదని సెప్టెంబర్ మొదటి వారం నుంచి ఈ షెడ్యూలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించబడిన ప్రకారమే ప్రతి పంచాయతీలలో ఏవైనా రెవెన్యూ సమస్యలు ఉంటే లబ్ధిదారుడు పూర్తిస్థాయిలో తీసుకొని వస్తే వారి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. గ్రామాలలో సమస్యపై విచారణ చేపట్టి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి పంచాయతీలో గ్రామసభ నిర్వహించినప్పుడు తమ అర్జీ రూపంలో అర్జీని స్వీకరించుకోవాలని ఆయన తెలిపారు. అర్జెంట్ స్వీకరించి తమ సంబంధిత అధికారులకు విన్నవించుకున్నప్పుడు తమ అధికారులు గ్రామ పంచాయతీలోకి వచ్చి విచారణ చేపట్టి లబ్ధిదారుని దగ్గర ఉన్న దస్తావేజులు తీసుకొని విచారణ చేపడతారని వారు తెలిపారు. దీంతోపాటు వన్ బి అడంగల్ రికార్డుతో సహా ఇంకోరి చేసి తమ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గత కొంతకాలం నుంచి రెవెన్యూ సమస్యలపై ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఎటువంటి అవినీతి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల ప్రధాన లక్ష్యమన్నారు.

## పొదిలి ఎస్ఐ వేమనను కలిసిన పలువురు టీడీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 27)

పొదిలి ఎస్ఐ వేమనను మాజీ ఎంపిటిసి సభ్యులు, ఆర్ఎంపి డాక్టర్ సయ్యద్ ఇమాంసా ఆధ్వర్యంలో పలువురు వార్డు టీడీపీ నాయకులు మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐకి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమాంసా వెంట మాజీ వార్డు మెంబర్ మస్తాన్, సీనియర్ టిడిపి నాయకులు షేక్ ఖాసిం, షబ్బీర్, రెహమాన్, రఫీలు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు

ePaper
www.shanmukhavelugu.com



# సమాజాన్ని మేల్కొల్పే మరిన్ని గీతాలు రావాలి

## రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 27)

ఇటీవల కలకత్తాలో జరిగిన సంఘటన నేపథ్యంలో రూపొందించిన వైద్యాలయమా మగ మృగాలమయమ గీతం రిమ్స్ మెడికల్ కళాశాలలో ఆవిష్కరించారు. ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా విద్యార్థినిలు జరుగుతున్న పరిణామాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు అన్నారు. ఇటీవల కలకత్తాలో జరిగిన యువ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం హత్యపై ప్రముఖ రచయిత్రి నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి రచించిన గీతాన్ని ప్రజా గాయకుడు నూకతోటి శరత్‌బాబు పాడిన వైద్యాలయమా మగ మృగాలమయమ దృశ్య గీతాన్ని ఒంగోలు మెడికల్ కళాశాల లెక్చర్ గ్యాలరీలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ తిరుమలరావు సంధానకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థినిలు విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని, విద్యార్థులు, విద్యార్థినిల పట్ల సోదర భావంతో మెలగాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు మద్యానికి దూరంగా ఉండాలని వాటి వల్ల సగం అనర్థాలు.గతం కంటే ఇప్పుడు స్వేచ్ఛ స్వతంత్రాలు ఎక్కువ య్యాయని, స్వేచ్ఛకు హద్దులుదాటితే వాటి పరిణామాలు దారుణంగా ఉంటాయని చెప్పారు. ఫ్రెండ్స్ మెడికల్ కళాశాలలో విద్యార్థుల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్రమశిక్షణతో చదువుకోవాలనిఅన్నారు. సమాజాన్ని మేల్కొల్పే మరిన్ని గీతాలు రూపొందించాలని వారు కోరారు. సంగీత దర్శకత్వం వహించిన వెస్లీ ఎడిటర్ షాన్ ఆయన అభినందించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిడాక్టర్ జాలాది మణిబాబు, నరసం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు తేళ్ల అరుణ, మాజీ ఎంపీపీ నాళం నరసమ్మ, ఎడిటర్ షాన్, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని ఆకాంక్ష

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 27)

పొదిలి నగర కమీషనర్ ఎల్ చంద్రశేఖర్రెడ్డి నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెం బదిలీ అవుతున్న సందర్భంగా పొదిలి మీడియా ప్రతినిధులు ఇంతకాలం పొదిలి ప్రజలకు అందించిన సేవలకు గుర్తుగా చిరు సత్కారం అందించారు. ఈ సందర్భంగా కమీషనర్‌కు శాలువతో సన్మనించి, పూల దండలు వేసి అభినందనలు తెలిపారు. ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తనదైన శైలిలో పరిష్కరించి అటు ప్రజా ప్రతినిధులను, ఇటు ఉన్నతాధికారులకు మెప్పించి ఒప్పించి ప్రజాభిమానాన్ని చురగొనటం చాలగొప్పతనం. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తు సమస్య తెలిసిన వెంటనే స్వయంగా తానే రంగంలోకి దిగి సమస్య పరిష్కరించడం వారి ప్రత్యేక శైలి. కార్మికులతో కలిసి పోవడం, తన సిబ్బంది తో నెర్పుగా పనులు చేయించడం తనకంటు ప్రత్యేకతను సంతరించుకున్నారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ మీడియా దృష్టిని ఆకర్షించగలిగారు. ప్రజా సమస్యలపై స్పందించిన తీరు మీడియా ప్రతినిధులకు ఆశ్చర్యానికి గురిచేసింది. జఠిల సమస్యలను చిటికలో పరిష్కార మార్గం కనుగొని ప్రజలకు తన శాయశక్తుల సేవచేయాలనే తపన మీడియా దృష్టిని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు టి సుబ్బారావు, జెకె విశ్వనాథం, ఆర్ మదార్ వలి, డిజిటల్ మీడియా తరపున అశోక్, జి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

**కమీషనర్‌కు మీడియా ప్రతినిధుల సత్కారం**

## నీతి,నిజాయితికి నిలువటద్దం

ప్రజా సమస్య ఎక్కడ ఉంటే అక్కడ ప్రత్యక్షం
వారి సేవలు ఎనలేనివి... సమస్యలను పరిష్కరించడంలో
వారిదొక ప్రత్యేక పంథా
భవిష్యత్తు ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని ఆకాంక్ష



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 27)

పొదిలి నగర కమీషనర్ ఎల్ చంద్రశేఖర్రెడ్డి నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెం బదిలీ అవుతున్న సందర్భంగా పొదిలి మీడియా ప్రతినిధులు ఇంతకాలం పొదిలి ప్రజలకు అందించిన సేవలకు గుర్తుగా చిరు సత్కారం అందించారు. ఈ సందర్భంగా కమీషనర్‌కు శాలువతో సన్మనించి, పూల దండలు వేసి అభినందనలు తెలిపారు. ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తనదైన శైలిలో పరిష్కరించి అటు ప్రజా ప్రతినిధులను, ఇటు ఉన్నతాధికారులకు మెప్పించి ఒప్పించి ప్రజాభిమానాన్ని చురగొనటం చాలగొప్పతనం. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తు సమస్య తెలిసిన వెంటనే స్వయంగా తానే రంగంలోకి దిగి సమస్య పరిష్కరించడం వారి ప్రత్యేక శైలి. కార్మికులతో కలిసి పోవడం, తన సిబ్బంది తో నెర్పుగా పనులు చేయించడం తనకంటు ప్రత్యేకతను సంతరించుకున్నారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ మీడియా దృష్టిని ఆకర్షించగలిగారు. ప్రజా సమస్యలపై స్పందించిన తీరు మీడియా ప్రతినిధులకు ఆశ్చర్యానికి గురిచేసింది. జఠిల సమస్యలను చిటికలో పరిష్కార మార్గం కనుగొని ప్రజలకు తన శాయశక్తుల సేవచేయాలనే తపన మీడియా దృష్టిని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు టి సుబ్బారావు, జెకె విశ్వనాథం, ఆర్ మదార్ వలి, డిజిటల్ మీడియా తరపున అశోక్, జి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కులు తీర్చుకునేందుకు కదలి వచ్చిన రాష్ట్ర మంత్రులు











(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 27)

ఎన్నికలకు ముందు ఉమ్మడి ప్రకాశం లోని ఎమ్మెల్యేలు అందరూ పశ్చిమ ప్రకాశంలోని ప్రసిద్ధిగాంచిన తర్లుపాడు మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో వెలసిన హజ్రత్ ఖాసిం స్వామి దర్గాలో మార్కాపురం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మొక్కుబడి కార్యక్రమాన్ని భారీ స్థాయిలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులైన గొట్టిపాటి రవి, డోల శ్రీ బాల వీర ఆంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్, వినయ్ కుమార్, చీరాల ఎమ్మెల్యేఎం ఎం.కొండయ్య, ఎర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, దామచర్ల సత్య పలువురు నాయకులు, తర్లుపాడు మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ జెడ్పిటిసి రావి భాషాపతి రెడ్డి, మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు టి వెలుగొండ రెడ్డి, టిడిపి యూత్ నాయకులు కందులు విగ్నేష్ రెడ్డి, కందుల రోహిత్ రెడ్డి, రావి చందు, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 31న నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు
## జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి రవితేజ యాదవ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 27)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) వారి ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ కస్టమైజ్డ్ స్కిల్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా మద్దిపాడు మండలం బీపీ సెజ్ గుండ్లపల్లి గ్రోత్ సెంటర్‌లోని జ్యోతి గ్రానైట్ ఎక్సపోర్ట్స్ వారి జ్యోతి క్వార్జ్ సర్ఫేసెస్ సంస్థలో హెచ్‌ఆర్ ఎక్సిక్యూటివ్, మెషిన్ ఆపరేటర్, ట్రైనీ ఆపరేటర్ ఖాళీలు ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేసేందుకు కలెక్టర్ కార్యాలయం ఎదురుగా పాత రిమ్స్‌లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా కార్యాలయంలో ఈ నెల 31వ తేదీన (శనివారం) ఉదయం 10 నుంచి సాయంత్రం 3గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి రవి తేజ యాదవ్ తెలిపారు. జిల్లాలోని 19 నుంచి 27 సంవత్సరాల మధ్య గల ఎంబీఏ, టెన్త్, ఐటిఐ ఫిట్టర్, ఎలక్ట్రికల్ , డిప్లొమా మెకానికల్, ఎలక్ట్రికల్ పూర్తిచేసిన నిరుద్యోగ యువకులు ఇంటర్వ్యూకు పాన్ కార్డు ,ఆధార్ కార్డు , సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం రూ.12,000 నుంచి రూ.20,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 8125215216 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## కేతనబోయిన వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో దద్దాల



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 27)

మండలంలోని నారాయపల్లి గ్రామానికి చెందిన కేతనబోయిన కాశయ్య గారి ఒంగోలు లో నూతన గృహప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణ వ్రతం కార్యక్రమంలో కనిగిరి వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాస రెడ్డి, మండల బిసీ నాయకులు మద్ది తిరుపతయ్య, గాయం వినయ్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ మధు, చింతం శ్రీను, సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో భక్తిశ్రద్ధలతో గోపూజ యాదవరాజులకు సన్మానం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 27)

గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సీవీ రామకృష్ణారావు , ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారిల ఆధ్వర్యంలో గోపూజ కార్యక్రమంతో పాటు యాదవ రాజుల సన్మాన కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించారు. పలువురు భక్తులు గో పూజలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో యాదవ రాజులు సన్నిధి గొల్లలు నరసింహారావు, శ్రీనివాసరావు, లాయర్ ధనవర్మ , జడా హర్షిల్ , శ్యాం ప్రసాద్ , చావలి రాజేష్ , రమణయ్యలను నూతన వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. శ్రీవారికి 21రకాల ప్రసాదాలను పండ్లను నివేదన చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 27)

దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగుజార్జి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలోని తాసిల్దార్ ఆఫీస్ నందు వినతిపత్రం ఇవ్వటం జరిగిందన్నారు. గద్వాల జిల్లా జోగులాంబ మండలం ఇరికిచెడులో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. దేశంలో రాష్ట్రంలో అంబేద్కర్‌కి అవమానం జరిగింది.ఓటు కల్పించిన మహానుభావుడు భారతదేశాన్ని ఎలా పరిపాలించాలి, పెద్ద రాజ్యాంగం రాసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రభుత్వానికి వినతి కోరుతూ తగలబెట్టిన విగ్రహం దగ్గర కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల వినతి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డప్పు, జానపదం రాష్ట్ర అధ్యక్షులు ఆదిరాల ఆదాము మాట్లాడుతూ భారతదేశంలో ప్రపంచ మేధావి అంబేద్కర్‌కి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ప్రజా సంఘాలతో వినతి కోరడం జరిగింది. దళిత సీనియర్ నాయకులు మాచవరపు నాగేశ్వరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చేతులెత్తి మొక్కే అంబేద్కర్ విగ్రహాన్ని ఎంతో బాధాకరమని ఈ యొక్క చర్యను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాలు దళిత సంఘాలు కుల సంఘాలు దళిత సంఘాలు ప్రజాసంఘాలు అందరూ ఉమ్మడిగా ఐక్య ఉద్యమాలు చేయాలని శిక్షించాలని దుర్మార్గులని కఠినంగా శిక్షించాలని కోరుతూ డిమాండ్ చేస్తూ చేయాలని కోరడం జరిగింది. దళిత మహిళ నాయకురాలు కడియం శారమ్మ వాడపల్లి మరియదాసు. తదితరులు పాల్గొన్నారు. దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు.పేరుపోగు జార్జి తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com